



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com



అక్షరకలం తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక: డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 93962 18955



సంపుటి : 17 సంచిక : 176 | 04-08-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00




# ఏఐతో కొన్ని ఉద్యోగాలకు ముప్పు తప్పదు

**సాధారణ కోడింగ్, టెలిసేల్స్ పనులను ఏఐ చేయగలదని తెలిపిన బిల్ గేట్స్**

**సంక్లిష్టమైన కోడింగ్ సవాళ్లను అధిగమించడానికి ఇంకా సమయం పడుతుందని వెల్లడి**

**పారాలీగల్స్, ఎంట్రీ-లెవల్ అకౌంటెంట్ల వంటి ఉద్యోగాలకు ముప్పు తప్పదని అంచనా**

**ఏఐ పురోగతి వేగం తనను చాలా ఆశ్చర్యపరిచిందని ఆయన వ్యాఖ్య**

అక్షరకలం ప్రతినిధి హైద్రాబాద్

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, దాని ప్రభావంపై మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. ఏఐ రాకతో పారాలీగల్స్, ఎంట్రీ-లెవల్ అకౌంటెంట్ల వంటి కొన్ని ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన అంగీకరించారు. అయితే, ఇదే సమయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏఐ ఒక గొప్ప వరంగా మారుతుందని, అనేక రంగాల్లో ఉత్పాదకతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం ఏఐ సామర్థ్యాలపై మాట్లాడుతూ, టెలిసేల్స్, టెలి సపోర్ట్ వంటి పనులతో పాటు సాధారణ కోడింగ్ టాస్క్‌లను కూడా ఏఐ సమర్థవంతంగా నిర్వహించగలదని బిల్ గేట్స్ పేర్కొన్నారు. అయితే, అత్యంత సంక్లిష్టమైన కోడింగ్ సవాళ్లను ఎదుర్కొనే స్థాయికి ఏఐ ఇంకా చేరుకోలేదని స్పష్టం చేశారు. ఈ స్థాయికి చేరడానికి ఒకట్రెండు సంవత్సరాలు పడుతుందా లేక దశాబ్ద కాలం పడుతుందా అనే దానిపై నిపుణుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని ఆయన వివరించారు.ఏఐ పరిశోధనలో కనిపిస్తున్న వేగవంతమైన పురోగతి తనను ఆశ్చర్యపరిచిందని గేట్స్ తెలిపారు. ముఖ్యంగా అల్ప ఆదాయ దేశాలలో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో ఉత్పాదకతను పెంచడానికి ఏఐకి అపారమైన అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సరైన పద్ధతిలో వినియోగిస్తే, ఏఐ మానవాళి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. గతంలో పరిశ్రమల్లోకి రొబోటిక్ ఆర్మ్స్ వచ్చినప్పుడు బ్లూ-కాలర్ ఉద్యోగాలపై ఎలా ప్రభావం పడిందో, ఇప్పుడు ఏఐ రాకతో వైట్-కాలర్ ఉద్యోగాలపై అలాంటి ప్రభావమే ఉంటుందని ఆయన పోల్చారు. ఈ మార్పులకు అనుగుణంగా ప్రపంచం సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

## సిందూర్, మహదేవ్ ఆపరేషన్‌లు

# చరిత్ర సృష్టించాయి



**మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. భారతదేశం ఏ దేశం మీద కావాలని దాడి చేయదని.. ఆత్మరక్షణ కోసం మాత్రమే దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇవాళ(ఆదివారం) గచ్చిబౌలిలో సెల్యూటింగ్ అవర్ హీరోస్ కార్యక్రమం నిర్వహించారు. వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమీషియన్స్ ఆధ్వర్యంలో సెల్యూటింగ్ అవర్ హీరోస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీఆర్డీవో చైర్మన్ సతీష్‌రెడ్డి, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వార్త 2లో

# ఏటీఎంలలో రూ. 500 నోట్లు బంద్?

**వైరల్ మెసేజ్‌పై కేంద్రం క్లారిటీ**

**ఏటీఎంలలో రూ. 500 నోట్ల పంపిణీ నిలిపివేతపై ఫేక్ న్యూస్**

**ఆర్‌బీఐ ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని కేంద్రం స్పష్టీకరణ**

**రూ. 500 నోట్లు యథావిధిగా చెల్లుబాటు అవుతాయని వెల్లడి**

**ఇలాంటి వదంతులను నమ్మవద్దని ప్రజలకు సూచన**

**గతంలోనూ ఇలాంటి ప్రచారాన్ని ఖండించిన ప్రభుత్వం**

అక్షరకలం ప్రతినిధి హైద్రాబాద్


ఏటీఎంల ద్వారా 500 రూపాయల నోట్ల జారీని నిలిపివేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆదేశాలు జారీ చేసిందంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్న సందేశం పూర్తిగా అవాస్తవమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆర్‌బీఐ అలాంటి ఆదేశాలేవీ ఇవ్వలేదని, ప్రజలు ఇలాంటి తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని హెచ్చరించింది.

## వైరల్ మెసేజ్‌లో ఏముంది?

2025 సెప్టెంబర్ 30 నాటికి ఏటీఎంల నుంచి రూ. 500 నోట్ల జారీని నిలిపివేయాలని ఆర్‌బీఐ బ్యాంకులను ఆదేశించిందని ఓ సందేశం వాట్సాప్‌లో చక్కర్లు కొడుతోంది. 2026 మార్చి 31 నాటికి 90 శాతం, సెప్టెంబర్ 30 నాటికి 75 శాతం ఏటీఎంలలో ఈ నోట్ల పంపిణీ ఆగిపోతుందని ఆ సందేశంలో పేర్కొన్నారు. ప్రజలు తమ వద్ద ఉన్న రూ. 500 నోట్లను మార్చుకోవాలని, భవిష్యత్తులో ఏటీఎంలలో కేవలం రూ. 100, రూ. 200 నోట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయని కూడా అందులో ఉంది.

## ప్రభుత్వం ఏం చెప్పింది?

ఈ వైరల్ సందేశంపై ప్రభుత్వ అధికారిక మీడియా సంస్థ అయిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. ఆర్‌బీఐ అలాంటి సూచనలేవీ చేయలేదని, రూ. 500 నోట్లు చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. "సెప్టెంబర్ 2025 నాటికి ఏటీఎంల నుంచి రూ. 500 నోట్ల పంపిణీని నిలిపివేయాలని ఆర్‌బీఐ బ్యాంకులను కోరిందా? ఈ మేరకు వాట్సాప్‌లో వ్యాపిస్తున్న సందేశం పూర్తిగా అవాస్తవం. ఆర్‌బీఐ నుంచి అలాంటి ఆదేశాలు జారీ కాలేదు. రూ. 500 నోట్లు చెల్లుబాటులోనే కొనసాగుతాయి" అని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ తన పోస్టులో పేర్కొంది. గత నెలలో కూడా ఇలాంటి వదంతే సోషల్ మీడియాలో వైరల్ అయిందని, అప్పుడు కూడా దానిని ఖండించామని అధికారులు గుర్తుచేశారు. కరెన్సీకి సంబంధించిన ఏ సమాచారాన్నైనా నమ్మే ముందు ఆర్‌బీఐ లేదా పీఐబీ వంటి అధికారిక వర్గాల ద్వారా నిర్ధారించుకోవాలని, ఇలాంటి మోసపూరిత సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.



# ఎన్నికల సంఘం పిలుపు... ఢిల్లీకి కేటీఆర్ బృందం

**ఆగస్టు 5న ఈసీఐ సమావేశానికి హాజరుకానున్న బీఆర్ఎస్**

**కేటీఆర్ నేతృత్వంలో ఢిల్లీకి వెళ్లనున్న ప్రతినిధి బృందం**

**ఎన్నికల సంస్కరణలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై చర్చ**

**బీఆర్ఎస్ పెండింగ్ వినతులపైనా చర్చించే అవకాశం**

**ఓటర్ల జాబితా సవరణ వివాదం నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యత**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీ పర్యటనకు సిద్ధమైంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఏర్పాటు చేసిన కీలక సమావేశంలో పాల్గొనేందుకు ఈ బృందం ఢిల్లీకి వెళ్లనుంది. రాజకీయ పార్టీలతో ఈసీఐ నిర్వహించనున్న ఈ భేటీ ఆగస్టు 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో జరగనుంది. ఈ సమావే శానికి హాజరుకావాల్సిందిగా బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల సంఘం కార్యదర్శి అశ్వనీ కుమార్ మోహల్ అధికారికంగా లేఖ పంపారు. తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి ద్వారా కూడా బీఆర్ఎస్ అధ్యక్షుడికి సమాచారం అందించారు.



కేటీఆర్ నాయకత్వంలోని ఈ బృందంలో పార్టీ సీనియర్ నేతలు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండనున్నారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేత కేఆర్ సురేశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు.

# కేసీఆర్ వల్లే ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు చేపట్టింది

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణ**

**రాయలసీమను రతనాల సీమ చేస్తానన్న కేసీఆర్‌ను గుర్తుచేసిన వైనం**

**తెలంగాణ ప్రయోజనాలను కేసీఆర్ విస్మరించారని తీవ్ర విమర్శ**

**నిజామాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యలు**

అక్షరకలం ప్రతినిధి హైద్రాబాద్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి, పొరుగు రాష్ట్రానికి లబ్ధి చేకూర్చేలా కేసీఆర్ వ్యవహరించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. "గోదావరిలో 3 వేల టీఎంసీల మిగులు జలాలు ఉన్నాయి, వాటిని ఏపీ వాడుకోవచ్చు" అని గతంలో కేసీఆరే స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణను పక్కనపెట్టి, రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారని, ఆయన మాటలతోనే ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకు వెళ్లిందని స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ ప్రభుత్వంపై సామాజిక మాధ్యమాల్లో తప్పు డు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ ఈ వ్యాఖ్యలు చేశారు.



# బనకచర్లను అడ్డుకునేందుకు ఎంతవరకైనా వెళతాం

**గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుంటామన్న తెలంగాణ**

**ఇది విభజన చట్టానికి విరుద్ధమంటున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**రాయలసీమకు నీటి తరలింపును సహించేది లేదని స్పష్టీకరణ**

**అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తామని వెల్లడి**

**గోదావరిపై కొత్త ప్రాజెక్టులతో హక్కులు కాపాడుకుంటామని హామీ**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈ ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుని తీరుతామని, తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు ఎంతవరకైనా వెళతామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టానికి పూర్తిగా విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.రామగుండం నియోజకవర్గంలో రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు ఉద్దేశించిన బనకచర్ల ప్రాజెక్టును తమ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, దీనిని నిలువరించేందుకు అన్ని చట్టపరమైన మార్గాలను అనుసరిస్తామని ఆయన వివరించారు. ఇప్పటికే కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ఈ విషయంపై చర్చించామని, అవసరమైతే సుప్రీం కోర్టును కూడా ఆశ్రయిస్తామని తేల్చిచెప్పారు.తెలంగాణ జల హక్కులను కాపాడటంలో తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి నదిపై ఇచ్చంపల్లితో పాటు ఇతర కొత్త ప్రాజెక్టులను నిర్మించి, గోదావరి బేసిన్‌లోని ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళితే, దానిని కచ్చితంగా అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ ప్రాజెక్టుపై పూర్తి వివరాలతో ఈ నెల 30న ప్రజాభవన్‌లో ఒక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు.

# సిందూర్, మహదేవ్ ఆపరేషన్‌లు చరిత్ర సృష్టించాయి

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

హైదరాబాద్:

భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. భారతదేశం ఏ దేశం మీద కావాలని దాడి చేయదని.. ఆత్మరక్షణ కోసం మాత్రమే దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇవాళ(ఆదివారం) గచ్చిబౌలిలో సెల్యూటింగ్ అవర్ హీరోస్ కార్యక్రమం నిర్వహించారు. వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమీషియన్స్ ఆధ్వర్యంలో సెల్యూటింగ్ అవర్ హీరోస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీఆర్టీవో చైర్మన్ సతీష్‌రెడ్డి, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. పెహల్గాం దాడుల్లో అమరులైన వీరులను స్మరిస్తూ వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమీషియన్స్ కార్యక్రమం నిర్వహించడం మంచి పరిణామమని కొనియాడారు వెంకయ్య నాయుడు. ఈ కార్యక్రమానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని వెంకయ్య నాయుడు తెలిపారు. కులాన్ని, మతాన్ని, భాషను, వర్గాన్ని ఉపయోగించి కొన్ని సంస్థలు గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. నీరు, నింగి, నేల ప్రతి దానికి శక్తి ఉందని తెలిపారు. భారతదేశానికి పోరాడే శక్తి ఉందని.. భారత ప్రభుత్వం ఎప్పటికీ మన దేశ పౌరుల కోసం మాత్రమే పనిచేస్తోందని.. ఇతర దేశాల ఒత్తిడికి లొంగదని ఉద్ఘాటించారు. ఎవరి పని వాళ్లు చిత్తశుద్ధితో చేస్తే అదే దేశభక్తి అవుతుందని సూచించారు. సిందూర్, మహదేవ్ ఆపరేషన్లలో పాల్గొన్న త్రివిధ దళాలకు శుభాకాంక్షలు తెలిపారు. 22 నిమిషాల్లోనే లక్ష్యాన్ని ఛేదించడం, సిందూర్, మహదేవ్ ఆపరేషన్‌లని ముగించడం అద్భుతమని ప్రశంసించారు. ఏబీఆర్ఎస్ఎం అనేది ఒక టీచర్స్ యూనియన్ అని... అయినప్పటికీ ఈ సంస్థ దేశభక్తి కోసం కృషి చేయడం అభినందనీయమని కీర్తించారు. ఆపరేషన్ సిందూర్ కొత్త చరిత్రను సృష్టించిందని ఉద్ఘాటించారు. పెహల్గాంకు బదులుగా భారతసైన్యం ఆపరేషన్ మహదేవ్ చేపట్టి పెహల్గాం ఉగ్రవాదులను మట్టుపెట్టారని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు. ఆపరేషన్ సిందూర్ కేవలం పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడి చేయడం కాదని వెంకయ్య నాయుడు వెల్లడించారు. సాధారణ పౌరులకు ప్రమాదం లేకుండా ఆపరేషన్ చేపట్టడం త్రివి ధ దళాల ప్రతిభకు నిదర్శనంగా చెప్పొచ్చని వ్యాఖ్యానించారు. ఆపరే షన్ సిందూర్‌కు చాలా దేశాలు ఇండియాకు మద్దతిచ్చాయని చెప్పుకొచ్చారు. మూడు దేశాలు మాత్రమే ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకించాయని తెలిపారు. పాకిస్థాన్ చేసే ఎదురు దాడులను భారత త్రివిధ దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ ఆత్మ నిర్భర్ భారత్ ప్రాజెక్ట్‌కు ఆదర్శంగా నిలిచిందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



( అక్షర కలం ప్రతినిధి) :







నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారుగడ్డ గ్రామంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు...

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కామెంట్స్...

ఇది సేవా కార్యక్రమం రాజకీయాలతో సంబంధం లేదు మునుగోడు నియోజకవర్గంలో పేదలకు కంటి సమస్య అనేది ఉండకుండా చూస్తాం రాబోయే కాలంలో మునుగోడు లోనే కంటి ఆసుపత్రి నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉచిత కంటి ఆపరేషన్ లు నిర్వహిస్తాం డబ్బుల కోసం కాంట్రాక్టర్ల కోసం నిర్మించింది కాళేశ్వరం తుమ్మిడిహట్టి వద్ద నీరు లభ్యత ఉన్నా కూడా కా%ష్ట్రఎ%దని మేడిగడ్డ వద్ద నిర్మించారు కాళేశ్వరంలో డిజైన్ లోపం, అశ్రద్ధ, నిర్లక్ష్యం, అవినీతి చోటుచేసుకుంది కారకులు ఎంతటి పెద్దవారైనా సరే ఈ ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని సూచిస్తున్నా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి గొర్రెల స్కాము, లిక్కర్ మాఫియా, గ్రానైట్ మాఫియా, ఇసుక మాఫియా, భూమాపియా లకు పాల్పడిన వారిని ఎంతటి వారినైనా శిక్షించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించినా తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి....



హైదరాబాద్ : (అక్షర కలం):

నాగోల్ లోని దేవి కన్వెన్షన్ సెంటర్ లో యాదాద్రి భువనగిరి జిల్లా , రాజంపేట మండలం ,రేణికుంటా గ్రామానికి చెందిన చింతలపురి వెంకట్రామిరెడ్డి గారి కుమార్తె ప్రవళిక – కిశోర్ రెడ్డి గార్ల వివాహ కార్యక్రమానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించినా తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు..

# బీసీల లక్ష్య సాధన పోరాటం రాజ్యాధికార దిశగా కొనసాగాలే...

### ముషీరాబాద్ అరుంధతి నగర్ అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్ యాదవ్:



హైదరాబాద్: ( అక్షర కలం)

బీసీ ల లక్ష్య సాధన పోరాటం రాజ్యాధికార దిశగా కొనసాగాలే అని ప్రముఖ సామాజిక నాయకుడు, అరుంధతీ నగర్ అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. (%హీూాూ%) ముషీరాబాద్ అసెంబ్లీ సాధన సమితి ఆధ్వర్యంలోని గాంధీ నగర్ డివిజన్ అరుంధతీ నగర్ ప్రధాన కూడలి దగ్గర సంఘం నాయకులు కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా అరుంధతీ నగర్ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ యాదవ్ విచ్చేసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెరుగు శ్రీనివాస్ యాదవ్ మాటాలాడుతూ, బీసీలు రాజకీయంగా సమాన వాట పొందడానికి కేంద్రం అడ్డు పడడం సరికాదన్నారు . బీసిల 42శాతం రిజర్వేషన్ల అమలుకై కేంద్రం పెద్దన్న పాత్ర వహించాలని కోరారు. బీసి రిజర్వేషన్ల సాధన, అమలుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు యాదగిరి, నాగుల ప్రకాష్, నవీన్, బాబా, సాయి, మల్లేశ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి స్నేహితుల చేయూత

(అక్షర కలం ప్రతినిధి):

అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామానికి చెందిన బదనపురం రాజయ్య అనే వ్యక్తి ఇటీవల గుండెపోటుతో మరణించగా, ఆదివారం నాడు బాల్య మిత్రులు అతని కుటుంబాన్ని పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటూ సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. స్నేహితుల దినోత్సవం రోజు తను లేకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి తక్షణ సహాయం కింద 50కిలోల బియ్యం అందించారు.



ఈ కార్యక్రమంలో అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1990–91 బ్యాచ్ ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు ముక్కెర సంపత్ కుమార్, బండారు వీరస్వామి, వేల్పుల కుమార్, రాయికుంట రాజమౌళి, అల్లాడి సంపత్, జాగిరి మల్లేష్, జాగిరి దేవేందర్, చుంచు శంకర్, కల్వల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు...





హుస్నాబాద్:( అక్షర కలం ప్రతినిధి ):

బీసీలను నయవంచనకు గురిచేయడానికే బీసీ రిజర్వేషన్లు పేరిట కాంగ్రెస్ పార్టీ కపట నాటకంమతపరమైన రిజర్వేషన్లతో బీసీలకు అన్యాయంభారత ప్రధానమంత్రి గౌ. శ్రీ. నరేంద్ర మోదీ గారి సహకారంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని హనుమాన్ నగర్ లోని 13 వ బూత్ అధ్యక్షులు వరికోలు నాగరాజు ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బీజేపీ – ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమం నిర్వహించి, ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు అవగాహన చేసి, కరపత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ. 12 లక్షల కోట్ల సహకారం చేసి,తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ఉజ్వల యోజన పథకం ద్వారా 12 లక్షల మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేశారని తెలిపారు. ఆవాస్ యోజన కింద రూ. 2.50 లను పేదలకు ఇండ్లకు కేటాయించరని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 80 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం జరిగింది. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 31 లక్షల మంది రైతులకు ఏటా రూ. 6 వేలు పెట్టుబడి సాయం అందజేస్తుంది. అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తు కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు భరోసా , బాసటగా నిలుస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండటంతో కాంగ్రెస్ పార్టీ కొత్త నాటకం ఆడుతుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి, కెబినిట్ ఆమోదం తెలిపిన, కేంద్రానికి పంపిన దాంట్లో మతపరమైన రిజర్వేషన్లు కల్పిస్తూ ముస్లింను బీసీలుగా పరిగణిస్తు, నిజమైన బీసీలకు అన్యాయం చేసే విధంగా, కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లు ఉన్నాయని, దాంట్లో నుండి ముస్లింను తొలగించి, మొత్తం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. బీసీలను నయవంచనకు గురిచేయడానికే కాంగ్రెస్ పార్టీ బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందన్నారు. వెంటనే బీసీ రిజర్వేషన్లలో మతపరమైన ముస్లిం వర్గాన్ని తోలగించి, మొత్తం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తే, భారతీయ జనతా పార్టీ దాన్ని స్వాగతిస్తుందని రాష్ట్ర నాయకత్వం తెలిపినట్లు గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అవకాశం కల్పిస్తే, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారి నేతృత్వంలో హుస్నాబాద్ పట్టణ అభివృద్ధి అద్భుతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పట్టణంలోని ప్రతి అభివృద్ధి పనిలో కేంద్రం వాటా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారి, కార్యదర్శులు వడ్డేపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, నాయకులు ఒగ్గోజు రాంనారాయణ, నంగునూరి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# 87-88 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రపంచ స్నేహితుల దినోత్సవ వేడుకలు....



హుస్నాబాద్ :(అక్షర కలం ప్రతినిధి ):

హుస్నాబాద్ పట్టణంలో ఆదివారము సాకు87–88 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని ఈరోజు ఆదివారం నాడు ఘనంగా ఆనందంగా ఆహ్లాదంగా స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నాము ఈరోజు మా స్నేహితులందరము కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎంతో ఆనందంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నాము గత 15 సంవత్సరం నుండి మా బడి సోపతి అందరం కలిసి వివిధ ప్రాంతాలలో ప్రతి సంవత్సరము స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము ఈరోజు మేము అందరం స్నేహితుల సంబంధించిన ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టుకొని ఎన్నడు విడిపోదని ఈ బంధము కంటే ఏ బంధం నిరూపించుకుంటున్నాము ఈ కార్యక్రమంలో కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్ టిఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి మహేందర్ ఏఎంసి మాజీ డైరెక్టర్లు అయిత శ్రీధర్ వడ్డేపల్లి వెంకటరమణ సీనియర్ జర్నలిస్టులు రామకృష్ణ బూట్ల శ్రీనివాస్ మరియు మిత్రులు ఆదర్శ మాజీ రైతులు గుర్రాల సంజీవరెడ్డి రెక్కల రాజిరెడ్డి ప్రముఖ వ్యాపారవేత్త బండారి రామనారాయణ జెట్టి వెంకట్ స్వామి చొక్కాచారి శ్రీనివాసరావు తోపాటు మిత్రులందరికీ ఈరోజు ఘనంగా స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నాము.

# హుస్నాబాద్ డివిజన్ ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక....



హుస్నాబాద్ :(అక్షర కలం ప్రతినిధి ):

హుస్నాబాద్ డివిజన్ ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఈరోజు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ నందు గౌరవ సలహాదారులు తాడూరి సురేష్ మరియు గూళ్ల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఇట్టి ఎన్నికలలో అధ్యక్షులుగా ముక్కెర రాజు యాదవ్ ఉపాధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా బైరగోని రాము కోశాధికారిగా కొడ ముంజ రాజ్ కుమార్ సహాయ కార్యదర్శిగా బోయిని సంపతి ప్రచార కార్యదర్శిగా పచ్చిమట్ల శ్రీకాంత్ లను ఎన్నుకోవడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు మరియు యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగినది



# లిక్కర్ మాఫియా గుప్పిట్లో ప్రభుత్వం

## కల్లు కాంపౌండ్‌లను ఎత్తేసే కుట్ర

## కులవృత్తులను అగౌరవపరుస్తున్న కాంగ్రెస్

## మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాసగౌడ్



హైదరాబాద్,

కుల వృత్తులను కాపాడుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని నాశనం చేయాలని చూస్తుందని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఏ కుల వృత్తిపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. ఆదాయం వచ్చే కుల వృత్తులను ప్రభుత్వం నాశనం చేయాలని చూస్తోందన్నారు. గీత కార్మికులకు ఐదు ఎకరాల పొలం ఇస్తామని చెప్పారు. గీత కార్మికులు చెట్లపై నుంచి పడి చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లుగీత వృత్తిని బంద్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. కల్లు కంపౌండ్ ద్వారా పది కులాలు బ్రతుకుతున్నాయి. ఉప్పల్‌లో తాటి చెట్లు- కొట్టి గీత కార్మికులకు నష్టం చేశారు. కల్లు కంపౌండ్‌ను నిషేధిస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తోంది. లిక్కర్ కంపెనీలు, డిస్టలరీలన్ని ఒకరిద్దరి చేతుల్లో నడుస్తున్నాయి. లిక్కర్ కంపెనీల కమిషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డరు. కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తూ ఓఆర్ఆర్ లోపల కల్లుపై నిషేధం విధించాలని చూస్తున్నారు. కుల వృత్తిని అవమానించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని నిషేధించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలం అవుతుంది. కల్తీ పాలు అరికట్టడంపై ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదు. రాష్ట్రంలో విచ్చలవిడిగా ఫార్మా కంపెనీలకు పర్మిషన్లు ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను తెలంగాణలో అమ్ముతున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఒక్కో ఎమ్మెల్యేకు 10 నుంచి 15 లక్షలు ఇస్తున్నారు. దాదాపు 35 మంది ఎమ్మెల్యేలు నెలవారీ డబ్బులు తీసుకుంటు-న్నారు. కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నది ఎవరనేది ప్రభుత్వం తేల్చాలి. గీత సంఘాల నుంచి ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకుంటూ కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నారా? బిఆర్ఎస్ హయాంలో జిల్లాకో నీరా కేంద్రం పెట్టాలని భావించాం. హైదరాబాద్ నగర నడిబొడ్డున నీరా కేఫ్ పెట్టి కులవృత్తిని కాపాడాం. కల్లు కంపౌండ్ దమ్ముంటే బంద్ చేసి చూడండి. కల్లు కంపౌండ్ బంద్ చేస్తే ప్రభుత్వాన్ని నడవనీయం. మళ్లీ కేసీఆర్ సీఎం కాగానే కల్లు దుకాణాలను తెరిపిస్తాం. వైన్ షాపులు కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఇస్తాం అని ప్రకటించారు. నిజామాబాద్ జిల్లాలో గౌడ కులస్తులపై నిషేధం విధించారు. 60 మంది గౌడ కుల స్త్రీలు గుడికి వెళ్తే గుళ్లోకి రావద్దని వెనక్కి పంపారు. లక్షలు, లక్షలు మామూళ్లు తీసుకుని కల్లు దుకాణాలు బంద్ చేస్తామంటే చూస్తూ ఊరుకోం. కల్లు దుకాణాలు బంద్ పెడితే బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మామూళ్లు తీసుకుంటున్న ఎమ్మెల్యేల పేర్లు బయటపెడతాం. హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలో గీత చెట్లు- ఉన్నాయి. కల్లు కంపౌండ్ పేదోళ్లకు రిక్రియేషన్ సెంటర్ లాగా ఉంటు-ంది. తాము అధికారంలోకి వచ్చాక లిక్కర్ మాఫియా నుంచి, కల్లు కంపౌండ్ నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. అలాగే తాటి చెట్లు- నరికిన వారిపై కేసులు పెట్టాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల వివక్ష చూపుతున్నారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రాలేదా అని ఆయన ప్రశ్నించారు. 34 శాతం రిజర్వేషన్లపై 2013లో కాంగ్రెస్ పార్టీ కోర్టుకు అఫిడవిట్ ఇచ్చి, ఈసారికి మాత్రమే బీసీ రిజర్వేషన్లు అని చెప్పిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మూలంగానే ఏపీ, తెలంగాణలో బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నట్లు- తెలిపారు. బీసీలకు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల రేవంత్ రెడ్డి. ఎప్పుడూ సానుకూలంగా లేరన్నారు. 2018లో మహారాష్ట్రలో ఆర్డినెన్స్ ఇచ్చి ఎన్నికలకు వెళ్తే నామినేషన్లు తర్వాత కోర్టు తీర్పు ద్వారా ఎన్నికలు ఆగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్లడంతోనే బీసీలకు గతంలో రిజర్వేషన్లు రాలేదన్నారు. బీసీ రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ వద్దకు తీసుకువెళ్లి కేంద్రంపై పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నారన్నారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చి ఎన్నికలు నిర్వహించాలని భిక్షమయ్య గౌడ్ చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం పర్యటన సందర్భంగా గౌడన్నలకు ఇస్తామన్న హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసిన శ్రీకాంత్ అనే యువకుడిని కొట్టించారన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేస్తామని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు. శ్రీకాంత్‌పై జరిగిన దాడికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. కల్లు అనేది ప్రకృతి పానీయమని, అలాంటి కల్లుని నిషేధించాలని ప్రభుత్వం చూస్తోందని కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. కల్తీ కల్లును కచ్చితంగా అరికట్టాలి. కానీ ఆ పేరుతో కల్లును నిషేదిస్తే ఖబడ్దార్ రేవంత్ రెడ్డి అని ఆయన హెచ్చరిం చారు. కల్లు మండువాలు, కల్లు గీత కార్మికుల జోలికి వస్తే రాజకీయంగా సంగతి తెలుస్తా మన్నారు. కల్లుగీత కార్మికులకు 25 శాతం వైన్ షాపులు కేటాయిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని దుయ్యబట్టారు. కల్లుగీత కార్మికులను దొంగల్లా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, గీత కార్మికుల ఉసురు ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుందన్నారు. నీరా కేఫ్‌ను హైదరాబాద్ నగరంలో పెడితే కాంగ్రెస్ వచ్చాక ఆగం చేసిందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గట్టు- రాంచందర్ రావు, నాగేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

## ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయం మాదే

## మీడియాతో మాజీమంత్రి హరీష్ రావు

సిద్దిపేట,

స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరగినా బిఆర్ఎస్‌దే విజయమని అన్నారు. కాంగ్రెస్ 20 నెలల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. స్థానిక ఎన్నికలపై ఈ మధ్య సర్వే చేయిస్తే.. తెలంగాణలో మొత్తం 31 జిల్లా పరిషత్‌లు ఉంటే.. 16 నుంచి 18 స్థానాలని బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతోందని ఆ సర్వేలో తేలిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకి దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్ అని ఉద్ఘాటించారు. రేవంత్ ప్రభుత్వం అన్నదాతలని ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు ఎరువులకు లైన్‌లో నిలబడ్డ దాఖలాలు లేవని.. రేవంత్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎకరానికి ఒకటే బ్యాగ్ అంటున్నారని... మళ్లీ లైన్లలో నిలబడే పరిస్థితి తీసుకువచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరూ రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌లోకి కాళేశ్వరం నీళ్లు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో మోటార్లు కాలకపోయేవని.. ఇప్పుడు మోటార్ వెండింగ్ దుకాణాలకు గిరాకీ పెరిగిందని విమర్శించారు. ఆనాడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో పది ఎకరాలు భూమి కొనవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్ పాలనలో తెలంగాణలో రెండు ఎకరాలు అమ్మితే ఆంధ్రాలో ఒక ఎకరం కొనే పరిస్థితి వచ్చిందని మాజీమంత్రి హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాలనకు, కాంగ్రెస్ పాలనకు ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని, స్థానిక ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నారని అన్నారు.

# గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్‌లు

## వందమంది పిల్లలు ప్రాణాలు పోయినా లెక్కలేదు

## సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,

ఢిల్లీకి చక్కర్లు కొట్టడం తప్ప, రాష్ట్రంలో పరిపాలనను చక్కదిద్దడం చేతగాదా సిఎం రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు.20నెలల కాంగ్రెస్ పాలనలో పాము కాట్లు, ఆత్మహత్యలు, ఫుడ్ పాయిజనింగ్ లతో 100కు పైగా గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోతే ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ గురుకులాల ఖ్యాతిని ఎవరెస్ట్ శిఖరం ఎత్తున నిలబెడితే.. రేవంత్ రెడ్డి అధఃపాతాళానికి దిగజార్చాడని విమర్శించారు. ఇంకెంత మంది ప్రాణాలు కోల్పోతే మీ రాతి గుండె కరుగుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా, నారాయణ్ ఖేడ్, నాగల్ గిద్ద మోడల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామం గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్.. ఇలా 48 గంటల్లో జరిగిన ఈ ఫుడ్ పాయిజన్ ఘటనలు కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనాలు అని విమర్శించారు. ప్రతిపక్షాలపై నోరు పారేసుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రోజురోజుకీ దిగజారుతున్న గురుకులాల దీనస్థితి కనిపించడం లేదా అని హరీశ్ రావు ప్రశ్నించారు. వరుసగా ఫుడ్ పాయిజన్లు జరిగి పదుల సంఖ్యలో విద్యార్థులు ఆసుపత్రి పాలవుతుంటే మనస్సు కరగడం లేదా అని నిలదీశారు. కేసీఆర్ గుర్తులు చెరిపేయాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి గురుకులాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుండటం చారిత్రక నేరమని విమర్శించారు. సంకుచిత మనస్తత్వంతో దళిత, గిరిజన, బడుగు, మైనార్టీ వర్గాల పిల్లలు చదువుకునే గురుకులాల ఖ్యాతికి గ్రహణం పట్టిస్తుండటం దుర్మార్గమని అన్నారు. స్వయంగా తానే మానిటరింగ్ చేస్తానని బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, మీ మానిటరింగ్ ఏమైంది? విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండి మీరు చేస్తున్నదేమిటని ప్రశ్నించారు.

# హెచ్‌సిఎ అక్రమాల్లో కెటిఆర్, కవిత

## తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి

హైదరాబాద్,

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అక్రమాల్లో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ప్రమేయముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి ఆరోపించారు. పదేళ్లుగా రాష్ట్రంలోని క్రికెట్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకున్నారని.. చాలా మందికి క్రికెటర్లకు గుర్తింపు లేకుండా చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీ-ఆర్, కవితతో పాటు హెచ్‌సీఏ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సంపత్‌కుమార్‌ను తక్షణమే విచారించాలి. వారి తప్పుడు నిర్ణయాల వల్ల గ్రామీణ క్రికెటర్లకు అన్యాయం జరిగింది. సమ్మర్ క్యాంపులను ఉచితంగా నిర్వహించాలి. కానీ డబ్బులు తీసుకున్నారు. దానికి మా వద్ద ఆధారాలున్నాయి. ఆ డబ్బంతా ఎక్కడికి పోయింది. అవకాశాల కోసం తెలంగాణ క్రికెటర్లు ఎదురుచూస్తున్నారు. హెచ్‌సీఏలో జరిగిన అక్రమాల వివరాలను సీఐడీ, ఈడీకి అందజేస్తాం. హెచ్‌సీఏ కార్యవర్గాన్ని రద్దు చేయాలి. హెచ్‌సీఏ ఎన్నికపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. క్రికెట్‌తో సంబంధం లేని జగన్మోహన్‌రావు ఎలా అధ్యక్షుడు అయ్యారు?ఆయన వెనుక కేటీ-ఆర్, కవిత ఉన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎలా ఓట్లు- వేస్తారు?ఐపీఎస్ అధికారి సజ్జనార్ కూడా ఎన్నికల్లో పాల్గొన్నారు. 155 క్రికెట్ అసోసియేషన్లు యాక్టివ్‌లో లేవు. అలాంటి వాటికి ఎన్నికలు ఎలా నిర్వహించారు?వెంటనే ఎన్నికలు రద్దు చేసి క్లబ్బులను ప్రక్షాళన చేయాలని గురువారెడ్డి డిమాండ్ చేశారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## బ్యాంకింగ్ రంగ షేర్లకు కలిసొచ్చిని కాలం

ముంబయి,

నష్టాలను వీడి దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. విశ్లేషకుల అంచనాలను మించి త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. దీంతో రెండ్రోజుల వరుస నష్టాల తర్వాత సూచీలు బయటపడ్డాయి. మరోవైపు రికార్డు త్రైమాసిక ఫలితాలను ప్రకటించినప్పటికీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 3 శాతానికి పైగా నష్టపోయాయి. సెన్సెక్స్ ఉదయం 81,918.53 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,757.73) స్వల్ప లాభాల్లో ప్రారంభమై వెంటనే నష్టాల్లోకి జారుకుంది. కాసేపటి తర్వాత మళ్లీ లాభాల్లోకి వచ్చిన సూచీ.. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,274.03 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 442.61 పాయింట్ల లాభంతో 82,200.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 122.30 పాయింట్ల లాభంతో 25,090.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.30గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, బీఈఎల్ షేర్లు రాణించాయి. రిలయన్స్, హెచ్‌సీఎల్ -టె-క్నాలజీస్, హిందుస్థాన్ యూనిలీవర్, టీ-సీఎస్, ఐటీ-సీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 69.04 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3374 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




# పంత్ మాంచెస్టర్ టెస్ట్ ఆడతాడా?

## ఫిట్‌నెస్ పై నెలకొన్న సందిగ్ధత

లార్డ్స్ టెస్ట్‌లో 22 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత, భారత జట్టుకు మరో ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, జట్టు స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ వేలికి గాయం. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్ట్ సందర్భంగా జస్ప్రీత్ బుమ్రా వేసిన బౌన్సర్ పంత్ వేలికి తగిలింది, దీని కారణంగా అతను మొత్తం మ్యాచ్‌లో వికెట్ కీపింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు అతని ఫిట్‌నెస్ గురించి సందిగ్ధత నెలకొంది. టీమ్ ఇండియా సహాయక కోచ్, రయాన్ టెన్ డోషెట్ గురువారం నాడు పంత్ ఫిట్‌నెస్ గురించి అప్‌డేట్ ఇచ్చారు. మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు పంత్ నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తాడని, అయితే అతని వికెట్ కీపింగ్ పరిస్థితి ఇంకా స్పష్టంగా లేదని ఆయన స్పష్టం చేశారు. టెన్ డోషెట్ మాట్లాడుతూ, “రిషబ్ లార్డ్స్ టెస్ట్‌లో వేలికి గాయంతో రెండు ఇన్నింగ్స్‌లలోనూ బ్యాటింగ్ చేశాడు. ఇప్పుడు అతని వేలి గాయం కాస్త తగ్గింది. మునుపటి కంటే మెరుగ్గా ఉంది. అతను మాంచెస్టర్‌లో అందుబాటులో ఉంటాడని మేము ఆశిస్తున్నాము. బ్యాట్స్‌మెన్‌గా అతని ఆడటం దాదాపు ఖాయం, కానీ కీపింగ్ గురించి తుది నిర్ణయం త్వరలో తీసుకుంటాం.” అని అన్నారు. లార్డ్స్ టెస్ట్‌లో గాయపడిన రిషబ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు, దీనివల్ల భారతదేశం ప్లేయింగ్ 11లో సమతుల్యత దెబ్బతింది. జట్టు నిర్వహణ ఇప్పుడు అలాంటి పరిస్థితులను మళ్లీ కోరుకోవడం లేదు. అందుకే పంత్ వికెట్ కీపింగ్ విషయంలో ఎటువంటి రిస్క్ తీసుకోకూడదని భావిస్తున్నారు. టెన్ డోషెట్ మాట్లాడుతూ, “కీపింగ్ అతనే చేయాలని అనుకుంటున్నాం. మ్యాచ్ మధ్యలో జట్టు మళ్లీ కీపర్‌ను మార్చాలని మేము కోరుకోవడం లేదు. అందుకే మేము జాగ్రత్తగా ఉంటున్నాం.” అని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాచారం ప్రకారం, రిషబ్ పంత్ తన గాయంతో ఎటువంటి ప్రాక్టీస్ చేయలేదు. వేలికి విశ్రాంతి ఇవ్వడం మంచిదని భావించాడు. మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు పూర్తిగా ఫిట్‌గా ఉండటమే దీని లక్ష్యం. అతను ఫిట్‌గా ఉంటే, మాంచెస్టర్ టెస్ట్‌లో ఆడతాడు. రెండు పాత్రలను(కీపింగ్, బ్యాటింగ్) పోషించవచ్చు. ప్రస్తుతం భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-2తో వెనుకబడి ఉంది. అటువంటి పరిస్థితిలో, పంత్ ఉండటం జట్టుకు నిర్ణయాత్మకంగా మారవచ్చు, అది బ్యాట్‌తో పరుగులు సాధించడం లేదా స్టంప్స్ వెనుక అద్భుతాలు చేయడం. మాంచెస్టర్ టెస్ట్ ప్లేయింగ్ 11లో పంత్ పేరు దాదాపు ఖాయమని భావిస్తున్నారు, కానీ అతను వికెట్ కీపింగ్ కూడా చేస్తాడా, లేదా జట్టు మరే ఇతర ప్రత్యామ్నాయంతో బరిలోకి దిగుతుందా? తుది ఫిట్‌నెస్ పరీక్ష తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటారు. భారత జట్టు ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డాడు. సాయి సుదర్శన్ బంతిని అర్ష్‌దీప్ వైపు ఆడాడు, ఆపడానికి ప్రయత్నిస్తుండగా అతని ఎడమ చేతికి గాయమైంది. టీమ్ ఇండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ అర్ష్‌దీప్ గాయాన్ని ధృవీకరించాడు.డ్యూచ్ మాట్లాడుతూ, ‘బౌలింగ్ చేస్తున్నప్పుడు బంతి అతని(అర్ష్‌దీప్) చేతికి తగిలింది. బంతిని ఆపడానికి ప్రయత్నిస్తుండగా అర్ష్‌దీప్ చేయికి గాయపడింది’ అని అన్నారు.

# ఉద్దేశ్యపూర్వకంగానే తనపై దాడి

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

పార్టీకి చెందిన వారే దాడికి పాల్పడ్డారు

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ ఆరోపణ

హైదరాబాద్,


ఆదివారం రాత్రి తనపై జరిగిన దాడి యత్నంపై సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్ స్పందించారు. తనపై ఉద్దేశ్యపూర్వకంగానే దాడి ప్రయత్నం జరిగిందని, తనకు కొందరిపై అనుమానం ఉందని తెలిపారు. తన నియోజకవర్గంలో తన పార్టీకి చెందిన ఓ నేత టార్గెట్ చేశారని స్పష్టం చేశారు. సదరు నేత రౌడీయిజం చేస్తాడని, గతంలో అతనిపై హత్య కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. తనపై దాడికి ప్రయత్నం చేసిన వారంతా బయట నియోజకవర్గానికి చెందిన వారే అని, అందులో కొందరిని తాను గుర్తు పడుతా అని ఎమ్మెల్యే శ్రీ గణేశ్ చెప్పారు. ఈరోజు ఉదయం సికింద్రాబాద్ ఎమ్మెల్యే ఎన్టీవీతో ప్రత్యేకంగా మాట్లాడారు. తనపైన ఉద్దేశ్యపూర్వకంగానే నిన్న రాత్రి దాడి ప్రయత్నం జరిగింది. నాకు కొందరిపై అనుమానం ఉంది. నా నియోజకవర్గంలో మా పార్టీకి చెందిన ఓ నేత నన్ను టార్గెట్ చేశారు. అతను రౌడీయిజం చేస్తాడు, గతంలో అతనిపై హత్య కేసులు ఉన్నాయి. గత శుక్రవారం నార్త్ జోన్ డీసీపీని కలసి ఫిర్యాదు చేశానని,నా సన్నిహితులను బయబ్రాంతులకు గురి చేస్తున్నారు. నిన్న దాడికి ప్రయత్నం చేసిన వారంతా బయట నియోజకవర్గానికి చెందిన వారేనని గణేశ్ అన్నారు. అందులో నేను కొందరిని గుర్తుపడుతా. మళ్లీ పోలీసులను కలిసి అన్ని వివరాలు రెండు రోజులో చెప్తా. పోలీసులు కేసు పారదర్శకంగా దర్యాప్తు చేయకపోతే నేనే వారి పేర్లు బయటపెడతా’ అని ఎమ్మెల్యే శ్రీ గణేశ్ తెలిపారు. మా గన్‌మెన్‌ల గన్స్ లాక్కున్నారా లేదా అని నేను చూడలేదు. నేను పోలీసులకు ఫిర్యాదు చేశాను. సీసీ కెమెరాల ద్వారా కేసు దర్యాప్త చేస్తున్నారు. తాను రోడ్డుపై కారులో వెళ్తున్నాను. మా కార్ సైరన్ కొట్టిన మాట వాస్తవమే. సైరన్ కొడితే డ్రైవర్ దగ్గరికి రావాలి, డ్రైవర్ పైన అటాక్ జరగాలి. కానీ నన్ను ఎందుకు టార్గెట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మా ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉంది. మా ప్రభుత్వం ఇలాంటి రౌడీయిజాన్ని చూస్తూ ఊరుకోదని ఎమ్మెల్యే శ్రీ గణేశ్ హెచ్చరించారు. మాణికేశ్వర్ నగర్‌లో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి వెళ్తున్న ఎమ్మెల్యేపై ఆదివారం రాత్రి దుండగులు దాడికి యత్నించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక


## సంపాదకీయం...


# టీ బీజేపీలో కుదుపు

కేంద్రంలో పాలనతోపాటు పార్టీని వదలని నేతలు, కార్యకర్తలు ఉన్న పార్టీగా పేరున్న బీజేపీలో పెద్దగా రాజకీయ సంక్షోభాలు కనబడవు. ఢిల్లీ గద్దెనే కాకుండా ఉత్తరభారతంలో అత్యధిక రాష్ట్రాల్లో తమ పాలనను నిలుపుకొంటున్న బీజేపీ.. దక్షిణాదిలో పాగా వేయాలని సుదీర్ఘ కాలంగా కలలు కంటున్నది. గతేడాది ఆంధ్రప్రదేశ్ పాలక కూటమిలో భాగమైనందుకు తెలుగు రాష్ట్రాల బీజేపీ అనుయాయులు మురిసిపోతున్నారు. అదే ఊపులో తెలంగాణలో కూడా డబుల్ ఇంజిన్ సర్కార్‌ను ఏర్పాటు చేయాలని వారు ఉబలాటపడుతున్నారు. నిజానికి రాజకీయ సమీకరణాలు కుదరక, కాంగ్రెస్ తప్పిదాల వల్ల తెలంగాణలో బీజేపీ అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో చెప్పుకోదగ్గ స్థానాలు సాధించగలిగింది తప్ప, ఇప్పటికీ ఈ నేలకు చెందిన ఓటర్ల మనస్సుల్లో 'ఇది మా పార్టీ' అన్న ముద్రను వేయలేకపోయింది. పార్టీలో ఉన్న నేతలతో పాటు తమ రాజకీయ అవసరాల కోసం చేరిన కొందరు రాజకీయ జీవులు తప్ప కొత్తగా ఆ పార్టీకి బలం చేకూరేలా జరిగిన పరిణామాలేవీ లేవు. ఎన్నికల సమయంలో గాలివాటం లాభం తప్ప జనం ఆ పార్టీ వెంట ఉన్నారని చెప్పడానికి రుజువులేమీ కానరావు. ఆ పార్టీ నాయకుల వెంబడి ఎప్పుడూ ఉండే కాషాయ తలపాగాల పాత ముఖాలే తప్ప కొత్తవేవి కానరావు. అయితే కేంద్రంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వం. కాబట్టి, తెలంగాణను కూడా బుట్టలో వేసుకొనే విద్య ఏదో వారి దగ్గర ఉంటుందనే ఆశ ఆ పార్టీ నాయకుల్లో ఉంది. తెలంగాణలో ఎటూగాని నేతలకు ఆశ్రయంగా పనికి రావడంతో ఆ పార్టీ నాయకుల సంఖ్య కూడా పెరిగింది. అయితే, ఈ మధ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక సమయంలో ఆ పార్టీ కొంత కుదుపులు ఎదుర్కోవలసి వచ్చింది. ఎన్నడూ లేని విధంగా కొందరు నేతలు తమ అసంతృప్తిని బహిరంగ చర్చకు తెచ్చారు. ఆ పదవిని ఆశించినవారిలో ఈటెల పేరు కూడా వినవచ్చింది. తనకు పదవిని కట్టబెట్టనందుకు ఆయన అలకబూనినట్టుగా వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే నిస్పృహలో జారుకున్నట్టుగా తెలుస్తున్నది. పార్టీ లైన్‌ను దాటి బహిరంగంగా ఎవరూ నోరు జారవద్దన్న అధిష్ఠానం ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఓ సీనియర్ నేతపై పరోక్షంగా మాటల దాడికి దిగడం చర్చనీయాంశంగా మారింది. ఇది ఆ పార్టీలో నేతల మధ్య సఖ్యత కొరవడిందని చెప్పేందుకు నిదర్శనం. నిజానికి ఈటెలను బీజేపీ రాజకీయంగా ఎంతగానో కాపాడింది. ఎమ్మెల్యేగా ఓడిపోయినా మేడ్చల్ పార్లమెంట్ సీటిచ్చి గెలిపించుకుంది. బీఆర్ఎస్‌ను వదిలిపెట్టిన తర్వాత ఆయన ఓ రాజకీయ శూన్యంలోకి కూరుకుపోయారు. తన చుట్టూ భూకబ్జాల కేసులు చుట్టుముట్టాయి. ఆ సమయం లో బీజేపీ శరణుజొచ్చి బతికి బయటపడ్డారనవచ్చు. ఆయన కూడా బీజేపీని తప్పుబట్టడమంటే అది అత్యాశే. అధ్యక్ష పదవి ఎన్నికల సందర్భంగా రాష్ట్ర బీజేపీకి ఊహించని షాక్ ఇచ్చినవారు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్. ఆయన కరుడుగట్టిన హిందూత్వవాది. ఓల్డ్ సిటీలో బీజేపీకి ఆయన బలమైన నాయకుడు. 2014 నుంచి వరుసగా మూడుసార్లు కమలం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుస్తూ వస్తున్నారు. అయితే వ్యక్తిగా ఆయన వివాదాస్పదుడు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎవరైనా నామినేషన్ వేయవచ్చని ఆ పార్టీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాజాసింగ్ నామినేషన్ వేయడానికి సిద్ధపడ్డారు. అయితే, నామినేషన్ పత్రంపై సంతకాలు చేసేందుకు మద్దతుదారులు దొరకకుండా చేసి తనను పోటీలో లేకుండా చేశారని పార్టీపై ఆయన అభియోగం. ఒకే నామినేషన్ రావడం వల్ల రామచందర్‌రావు ఎంపిక ఏకగ్రీవమైంది. ఇదంతా ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగిన కుట్ర అని రాజాసింగ్ అం టున్నారు. అంతటితో ఆగకుండా ఆయన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ, ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించాలని గవర్నర్‌కు సిఫారసు చేయాలని పార్టీకి లేఖ కూడా రాశారు. పార్టీకి, హిందూత్వానికి రాజాసింగ్ గట్టి నిబద్ధుడే కానీ, తన దుందుడుకుతనం వల్ల పార్టీకి ఏ కష్టాలు తెచ్చి పెడతారోనని బీజేపీ భయం కావచ్చు. ఆయనలో రాజకీయ పరిపుష్టి కన్నా మతఛాందసమే ఎక్కువ. పాత్రికేయుల ముందు ఎంతో సంయమనం తో మాట్లాడవలసి ఉంటుంది. తమ అంచనాలకు తగ్గట్టుగా లేకపోవడమో లేక ఇప్పటికే ఒక రాజ్యాంగ పదవి ఉందనో పార్టీ ఆయనని పక్కనపెట్టి ఉండవచ్చు. ఆయ న ఇతర పార్టీల కన్నా బీజేపీకే సరిగ్గా సరిపోతారు. ఆ యన రాజీనామా వల్ల అటు తనకు ఇటు బీజేపీకి నష్ట మే. ఏదో సామరస్యమార్గంలో ఇది ముగిసిపోవచ్చు. బీజేపీని చిక్కుల్లో పెడుతున్నవారిలో ఇప్పుడు సొంత పార్టీకే చెందిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి చేరిపోయారు. ఏడవ తేదీన వికారాబాద్‌లో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఆ సందర్భంగా చేసిన ప్రసంగంలో పార్టీ కార్యకర్తలపై ఆయన విరుచుకుపడ్డారు. కేవలం హిందూత్వం కోసం పని చేయాలనుకుంటే పార్టీని వదిలి ఆరెస్సెస్, భజరంగ్‌దళ్‌లో చేరాలని కార్యకర్తలకు సూచించారు. 'పార్టీ ఉన్నది ఎన్నికల్లో గెలిచేందుకే. భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్ అనేవారు విశ్వహిందూ పరిషత్‌లో చేరి సమాజసేవ చేయండి. బీజేపీలో ఉండాలనుకుంటే గ్రామాల్లో తిరిగి పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు అందించండి. కేవలం హిందూత్వ భావన ఉంటే పదవులు దక్కవు' అని గట్టిగా మందలించారు. మరో చోట కార్యకర్తల కోరికను నిరాకరించడంతో 'మీకు కార్యకర్తలు అవసరం లేదా!' అని వారు ఆయన్ని నిలదీశారు. 'అవసరం లేదు. నాకు పార్టీయే ముఖ్యం' అని ఆయన సమాధానమిస్తూ వెళ్లిపోయారు. అయితే పార్టీ మూల సూత్రాలను ప్రశ్నించిన కొండా మాటలపై బీజేపీ పాతకాపులెవరూ ఇంతవరకు నోరువిప్పలేదు. రాజాసింగ్ బెడదతో తికమక పడుతున్న పార్టీ ఇప్పుడే ఈ వ్యవహారంలో తలదూర్చ దలుచుకోలేదేమో. దేశవ్యాప్తంగా కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీల నేతల చేరిక వల్లనే బీజేపీ బలపడి పాలనాపరంగా విస్తరించింది. మడి కట్టుకొని ఉంటే ఈ విజయాలు సాధ్యపడేవి కాదు. ఇదే సూత్రం ఇక్కడ కూడా పాటించాలనుకుంటే ఆ పార్టీ తెలంగాణ నేతల పట్ల కూడా ఉదాసీనంగా ఉండక తప్పదు.



# ఇషాన్ కిషన్‌కు సన్‌రైజర్స్ గుడ్ బై?





ఐపీఎల్ 2025 సీజన్‌లో తీవ్రంగా నిరాశపర్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అప్‌కమింగ్ సీజన్‌పై ఫోకస్ పెట్టింది. టైటిలే లక్ష్యంగా జట్టును తయారు చేస్తోంది. ఇప్పటికే కొత్త బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ పేసర్ వరుణ్ ఆరోన్‌ను నియమించింది. జట్టు ప్రక్షాళనపై కూడా ఫోకస్ పెట్టింది. జట్టులో కొనసాగించే ఆటగాళ్లతో పాటు రిలీజ్ చేసే ఆటగాళ్ల జాబితాను రూపొందిస్తోంది. రిటెన్షన్ ప్రక్రియకు ముందే ట్రేడింగ్ విండో ద్వారా ఆటగాళ్లను మార్చుకునే వెసులు బాటు కూడా పరిశీలిస్తోంది. ట్రేడింగ్ విండో ద్వారా కోల్‌కతా నైట్‌రైడర్స్ స్టార్ బ్యాటర్ వెంకటేష్ అయ్యర్‌ను జట్టులోకి తెచ్చుకోవాలని సన్‌రైజర్స్ భావిస్తున్నట్లు జాతీయ మీడియాలో పలు కథనాలు వచ్చాయి. వెంకటేష్ అయ్యర్‌కు బదులు ఇషాన్ కిషన్‌ను ఇచ్చేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోవైపు వెంకటేశ్ అయ్యర్‌ను వదులుకునేందుకు కేకేఆర్ ట్రేడింగ్ విండో ఓపెన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో వెంకటేశ్ అయ్యర్‌ను కేకేఆర్.. రూ. 23.75 కోట్ల భారీ దరకు కొనుగోలు చేసింది. కానీ అతను దారుణంగా విఫలమయ్యాడు. 20 పరుగుల సగటుతో 142 పరుగులు మాత్రమే చేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ 354 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ ఉంది. అయితే చాలా మ్యాచ్‌ల్లో ఇషాన్ కిషన్ విఫలమయ్యాడు. అతని వైఫల్యం సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయవకాశాలను ప్రభావితం చేసింది. క్యాష్ డీల్ ద్వారా వెంకటేష్ అయ్యర్ తీసుకోవడానికి సన్‌రైజర్స్ ప్రయత్నం చేయవచ్చని కూడా ప్రచారం జరుగుతోంది. ట్రేడింగ్ ద్వారా సంజూ శాంసన్ తీసుకోవాలని సీఎస్‌కే ప్రయత్నిస్తున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. రిషభ్ పంత్ కోసం ఢిల్లీ ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ కథనాలపై సంబంధిత ఫ్రాంచైజీలు ఇప్పటి వరకు ఎలాంటి కామెంట్ చేయలేదు. ఆటగాళ్లను ఒక జట్టు నుంచి మరో జట్టుకు పరస్పర అంగీకారంతో మార్చుకోవడాన్ని ట్రేడింగ్ అంటారు. ఐపీఎల్‌లో ట్రేడింగ్ రెండు దశల్లో జరుగుతుంది. తొలి దశ.. ఐపీఎల్ సీజన్ ముగిసిన ఏడు రోజుల తర్వాత ట్రేడింగ్ విండో ఓపెన్ అవుతుంది. తదుపరి సీజన్ కోసం వేలం నిర్వహించే వారం రోజుల ముందుకు వరకు ఇది కొనసాగుతోంది. ఈ సమయంలో ఫ్రాంచైజీలు.. ఆటగాళ్ల కోసం సంప్రదింపులు జరుపుకోవచ్చు. రెండో దశ.. ఐపీఎల్ వేలం ముగిసిన మరుసటి రోజు ఓపెన్ అవుతుంది. తదుపరి ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి 30 రోజుల ముందు వరకు కొనసాగుతోంది. ఆల్–క్యాష్ డీల్స్ : ఒక జట్టు కావాల్సిన ఆటగాడి కోసం అతని పాత జట్టుకు డబ్బు చెల్లిస్తుంది. గతంలో హార్దిక్ పాండ్యా(గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబైకి), కామెరూన్ గ్రీన్(ముంబై ఇండియన్స్ నుంచి ఆర్‌సీబీ) వంటి ఆటగాళ్ల ట్రేడ్‌లు ఈ విధంగానే జరిగాయి. ప్లేయర్ స్వాప్స్: రెండు జట్లు ఆటగాళ్లను ఒకరికొకరు మార్చుకుంటాయి. దేవదత్ పడిక్కల్, ఆవేశ్ ఖాన్ ఇలానే ఒక జట్టు నుంచి మరొక జట్టుకు మారారు. ఆటగాడిని ట్రేడ్ చేసినప్పుడు సదరు ఆటగాడి ధరను టీమ్ సాలరీ పర్స్ నుంచి కట్ చేస్తారు. అదే సమయంలో విక్రయించే జట్టుకు ఆ మొత్తం జమవుతుంది. అవసరమైతే ఎక్కువ జీతం ఇవ్వడానికి కూడా ఫ్రాంచైజీలు సిద్ధపడుతాయి. అయితే ఇందుకు బీసీసీఐ అనుమతి అవసరం. విదేశీ ఆటగాళ్లను ట్రేడ్ చేయాలంటే వారి దేశ క్రికెట్ బోర్డుల అనుమతి అవసరం.

# సంపదను సృష్టించడంలో రారాజు బీసీసీఐ





క్రికెట్ రిచెస్ట్ క్రికెట్ బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) చరిత్ర సృష్టించింది. సంపదను సృష్టించడంలో మరోసారి రారాజుగా నిలిచింది. క్రికెట్ పెద్దన్నగా ప్రపంచాన్ని శాసిస్తున్న బీసీసీఐ.. 2023– 24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా రూ. 9,741.7 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో సగం కంటే ఎక్కువ ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) ద్వారానే రావడం గమనార్హం. ప్రస్తుతం బీసీసీఐ వద్ద సుమారు రూ. 30 వేల కోట్లు సేవింగ్స్‌గా ఉండగా.. వీటి మిత్తి(వడ్డీ) ద్వారానే ఏడాదికి బోర్డు ఖాతాలో రూ. 1000 కోట్లు జమవుతున్నాయి. ప్రస్తుతం ఈ లెక్కలు క్రికెట్ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నాయి. బీసీసీఐకి ఐపీఎల్ బంగారు బాతుగా మారింది. బోర్డు ఆర్జించిన వార్షిక ఆదాయంలో ఐపీఎల్ వాటా 59 శాతంగా ఉంది. ఈ క్యాష్ రిచ్ లీగ్ ద్వారానే రూ. 5,761 కోట్లు బోర్డు ఖాతాలో చేరాయి. 2007లో ప్రారంభమైన ఐపీఎల్..బీసీసీఐ తలరాతను పూర్తిగా మార్చేసింది. కేవలం ప్యాయర్ షిప్, ప్రతిభ కలిగిన ఆటగాళ్లను వెలికి తీయడమే కాకుండా ఆర్థికంగా బోర్డుకు కీలకంగా మారింది. ఈ టోర్నీ మీడియా హక్కుల ద్వారానే బీసీసీఐ కోట్ల రూపాయాలను ఆర్జిస్తోంది. ప్రతిభ కలిగిన దేశవాళీ ఆటగాళ్లకు కూడా ఐపీఎల్ ఓ వేదికగా మారింది. సీజన్ సీజన్‌కు మరింత అభివృద్ధి చెందుతూ బ్రాడ్‌కాస్టర్స్, స్పాన్సర్స్ నుంచి డిమాండ్‌ను సొంతం చేసుకుంటుంది. పీఎల్ కానీ మీడియా హక్కుల ద్వారా బోర్డు అదనంగా రూ. 361 కోట్లను ఆర్జించింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్ ద్వారా బోర్డుకు రూ. 378 కోట్లు వచ్చాయి. రూ. 30వేల కోట్ల సేవింగ్స్ నుంచి దాదాపు రూ. 1000 కోట్ల వడ్డీ వచ్చింది. ఏడాది ఏడాదికి బీసీసీఐ ఆదాయం పెరుగుతుందే తప్పా తగ్గడం లేదు. 2021–22 ఆర్థిక సంవత్సరంలో రూ. 4,360 కోట్లు ఆర్జించిన బీసీసీఐ.. 2022–23లో రూ. 6820 కోట్లను రాబట్టింది. ఇప్పుడు ఏకంగా రూ.9,741.7 కోట్లను ఆర్జించింది. గత రెండేళ్లలో బీసీసీఐ ఆదాయం రూ.5 వేల కోట్లు పెరిగింది. ఐపీఎల్ మీడియా రైట్స్, కమర్షియల్ ఒప్పందాలతోనే ఈ పురోగతి సాధ్యమైంది.





అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# చరిత్ర సృష్టించే దిశగా రిషబ్ పంత్

ఇంగ్లాండ్?తో నాలుగో టెస్టుకు టీమ్ఇండియా సిద్ధమవుతోంది. జూలై 23న ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ సిరీస్?లో 2-1తో వెనకబడ్డ భారత్ నాలుగో మ్యాచ్?లో నెగ్గి సిరీస్?ను సమం చేయాలని భావిస్తోంది. ప్రస్తుత సిరీస్?లో టీమ్ఇండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటికే రెండు సెంచరీలు సహా 425 పరుగులు చేశాడు. ఈ క్రమంలో నాలుగో టెస్టులో పంత్?ను పలు రికార్డులు ఊరిస్తున్నాయి. ప్రస్తుతం నాలుగో ఎడిషన్ వరల్డ్?టెస్టు ఛాంపియన్?షిప్ టోర్నమెంట్ నడుస్తోంది. ఇందులో టీమ్ఇండియా సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ రికార్డును పంత్? బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. మొత్తం డబ్ల్యూటీసీ హిస్టరీలో అత్యధిక పరగులు బాదిన బ్యాటర్?గా రోహిత్ శర్మ టాప్?లో కొనసాగుతున్నాడు. రోహిత్ 69 ఇన్నింగ్స్?లో 2716 పరుగులు చేశాడు. ఈ లిస్ట్?లో రిషభ్? 2677 (66 ఇన్నింగ్స్??) పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. అయితే పంత్ మరో 40 పరుగులు బాదితే డబ్ల్యూటీసీలో అత్యధిక పరుగులు బాదిన టీమ్ఇండియా



బ్యాటర్?గా టాప్?లోకి దూసుకెళ్తాడు. ప్రస్తుతం పంత్ ఉన్న ఫామ్?లో 40 పరుగులు బాదడం పెద్ద విషయమేమీ కాదు. నాలుగో టెస్టులోనే ఈ ఘతన సాధించే ఛాన్స్ ఉంది. మాంచెస్టర్ టెస్టులో పంత్ ముంగిట 61ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన భారత వికెట్ కీపర్ బ్యాటర్?గా రికార్డ్ కొట్టే అవకాశం ఉంది. 1964లో భారత్- ఇంగ్లాండ్ టెస్టు సిరీస్?లో టీమ్ఇండియా బ్యాటర్ బుధ్ది కుందరాన్ 10 ఇన్నింగ్స్?లో 525 పరుగులు చేశాడు. అప్పట్నుంచి ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన భారత కీపర్?గా కుందరాన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే టెస్టు సిరీస్?లో 500ం రన్స్ చేసిన ఏకైక భారత వికెట్ కీపర్?గానూ కుందరాన్ ఉన్నాడు. ఇక పంత్ ఈ సిరీస్?లో ఇప్పటికే 6 ఇన్నింగ్?ల్లో 7.80 యావరేజ్?తో 425 పరుగులు చేశాడు. మిగిలిన రెండు టెస్టుల్లో ఇంకో 101 రన్స్ నమోదు చేస్తే పంత్ 61ఏళ్ల రికార్డ్?ను బ్రేక్ చేసినట్లవుతుంది. టెస్టు సిరీస్?లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన వికెట్ కీపర్ బ్యాటర్?గా రికార్డ్ సృష్టిస్తాడు. అంతేకాకుండా ఓ టెస్టు సిరీస్?లో వికెట్ కీపర్ బ్యాటర్ బాదిన అత్యధిక పరుగులు 606. సౌతాఫ్రికా- ఆస్ట్రేలియా 1966-67 టెస్టు సిరీస్?లో సఫారీ వికెట్ కీపర్? డెనిస్ లిండ్సే 5 మ్యాచ్?ల్లో 606 రన్స్ చేశాడు. అప్పట్నుంచి ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగు బాదిన బ్యాటర్?గా వరల్డ్ రికార్డ్ డెనిస్ పేరిటే ఉంది. ఈ సిరీస్?లో పంత్ మరో 182 రన్స్ చేస్తే, ఈ ప్రపంచ రికార్డ్ సైతం తన పేరిట లిఖించుకోగలడు. కాగా, ఓ టెస్టు ఫార్మాట్ చరిత్రలో ముగ్గురంటే ముగ్గురు వికెట్ కీపర్లు ఓ సిరీస్?లో 500ం రన్స్ పరుగులు సాధించారు. డెనిస్ లిండ్సే (సౌతాఫ్రికా), ఆండీ ఫ్లవర్ (జింబాబ్వే), కుందరాన్ (భారత్) మాత్రమే ఈ ఘనత సాధించారు. ప్రస్తుత సిరీస్?లో ఇరుజట్ల వికెట్ కీపర్లు పంత్ (425 రన్స్), జెమీ స్మిత్ (415 పరుగులు)కు అరుదైన ఘతన సాధించే అవకాశం ఉంది.



# బుమ్రా ఆడినప్పుడే భారత్ ఎక్కువ మ్యాచ్?ల్లో ఓడిపోయింది!

## ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్



ఇంగ్లాండ్ పర్యటనలో మూడు మ్యాచ్?ల తర్వాత ఆతిథ్య జట్టు 2-1తో లీడ్?లో కొనసాగుతోంది. ఇక భారత్- ఇంగ్లాండ్ మధ్య జూలై 23న నాలగో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్?కు ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియం వేదిక కానుంది. ఇందులో నెగ్గి సిరీస్?ను సమం చేయాలని భారత్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా జట్టు కూర్పుపై అందరి దృష్టి నెలకొంది. అయితే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్ లోడ్ కారణంగా ఈ సిరీస్?లో మూడు మ్యాచ్?లే ఆడుతాడని మేనేజ్?మెంట్ ఇప్పటికే చెప్పింది. చెప్పినట్లే తొలి మ్యాచ్?లో ఆడిన బుమ్రా, రెండో టెస్టులో బెంచ్?కు పరిమితమయ్యాడు. ఇక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో మళ్లీ బరిలోకి దిగాడు. ఇక మిగిలిన రెండు మ్యాచ్?ల్లో బుమ్రా ఏదైనా ఒకే మ్యాచ్?లో ఆడే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం వెనుకంజలో ఉన్న టీమ్ఇండియా సిరీస్ నెగ్గాలంటే తదుపరి రెండు టెస్టుల్లోనూ విజయం సాధించాల్సిందే. ఈ లెక్కన బుమ్రా తదుపరి రెండింట్లో ఏ టెస్టులో ఆడాతాడని ఆసక్తి నెలకొంది. అయితే ఇలాంటి పరిస్థితుల్లో బుమ్రా విషయంలో టీమ్ఇండియా తమ ప్లాన్ మార్చుకోవాలని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్ అన్నాడు. ఈ సిరీస్?లో బుమ్రా మూడు మ్యాచ్?లే ఆడతాడని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశాడు. అయితే ఈ సిరీస్?లో ఇప్పటివరకు బుమ్రా ఆడిన రెండు మ్యాచ్?ల్లోనూ భారత్ ఓడిందని, ఎడ్జ్?బాస్టన్?లో విజయం సాధించిన? టెస్టులో అతడు ఆడలేదని పేర్కొన్నాడు. "బుమ్రా ఐదింట్లో మూడు టెస్టులే ఆడతాడని గంభీర్ చెప్పాడు. అంటే వాళ్లకు అతడి విషయంలో ఓ ఛాయిస్ ఉంది. బుమ్రా ఇప్పటికే రెండు మ్యాచ్?లు ఆడాడు. ఇంకా ఈ సిరీస్?లో రెండు టెస్టులు ఆడాల్సి ఉంది. గంభీర్ చెప్పినట్లు బుమ్రా నాలుగో మ్యాచ్?లో ఆడి, ఒకవేళ ఇందులో టీమ్ఇండియా నెగ్గితే సిరీస్ 2-2తో సమం అవుతుంది. అప్పుడు బుమ్రాను ఐదో టెస్టులోనూ ఆడించాలనుకుంటారు""కానీ భారత్ ఓడిపోతే సిరీస్ 3-1గా మారుతుంది. అప్పుడు ఆఖరి మ్యాచ్?లో బుమ్రా ఆడడు. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే? బుమ్రా ఆడనప్పటి కంటే అతడు ఆడినప్పుడే టీమ్ఇండియా ఎక్కుగా ఓడిపోతుంది. అయినా అతడు ప్రపంచంలో అత్యుత్తమ బౌలర్. కానీ, అతడి బౌలింగ్ యాక్షన్ ఇబ్బందిగా ఉంటుంది" అని లాయిడ్ అన్నాడు. కాగా, ఈ సిరీస్?లో బుమ్రా రెండు మ్యాచ్?ల్లో 12 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండుసార్లు 5 వికెట్ల ప్రదర్శన చేశాడు. అయిచతే దరదృష్టవశాత్తు టీమ్ఇండియా ఈ టెస్టుల్లోనూ ఓటమిపాలైంది. దీంతో బుమ్రా తదుపరి రెండింట్లో ఏ మ్యాచ్?లో ఆడతాడని ఆసక్తి నెలకొంది. ఇక 2018లో బుమ్రా టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. ఇప్పటిదాకా 47 టెస్టుల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. అయితే అందులో భారత్ 20 మ్యాచ్?ల్లోనే నెగ్గింది. 23 టెస్టుల్లో ఓడింది. ఇక బుమ్రా డెబ్యూ తర్వాత అతడు లేకుండా టీమ్ఇండియా 27 మ్యాచ్?లు అడితే అందులో 19 నెగ్గింది.



# సిరాజ్‌పై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్‌పై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ప్రశంసల జల్లు కురిపించాడు. సిరాజ్.. టీమిండియా బౌలింగ్ సింహం అని కొనియాడాడు. అతని అంకిత భావం, పోరాట స్ఫూర్తి అద్భుతమన్నాడు. సిరాజ్ వంటి ఆటగాడు జట్టులో ఉండటం టీమిండియా అదృష్టమని తెలిపాడు. ఎన్ని ఓవర్లు వేసినా అలిసిపోడని, జట్టు కోసం అదనపు బాధ్యత తీసుకునేందుకు ఎప్పుడూ ముందుంటాడని చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడిన సిరాజ్ 32 సగటుతో 13 వికెట్లు తీసాడు. జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో (6/70) ఆరు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. లార్డ్స్ టెస్ట్‌లో బ్యాట్‌తోనూ జడేజాతో కలిసి టీమిండియా విజయం కోసం పోరాడాడు. కానీ దురదృష్టవశాత్తు ఆఖరి వికెట్‌గా వెనుదిరగడంతో భారత్‌కు ఓటమి తప్పలేదు. నాలుగో టెస్ట్ బుధవారం నుంచి మాంచెస్టర్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన ర్యాన్ టెన్ డస్కాటే.. సిరాజ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుతూ ప్రశంసల జల్లు కురిపించాడు. ' మహమ్మద్ సిరాజ్ వంటి ఆటగాడు జట్టులో ఉండటం టీమిండియా అదృష్టం. ఒక ఫాస్ట్ బౌలర్‌గా అతని నుంచి మనం ఆశించే ఫలితం ఎప్పుడూ రాకపోవచ్చు. కానీ మనస్ఫూర్తిగా చెబుతున్నా అతను ఓ సింహం. అతను బంతిని అందుకున్న ప్రతీసారి ఏదో జరగబోతుందని అనిపిస్తుంది. అతను ఎప్పుడూ వర్క్‌లోడ్‌ను తగ్గించుకునేందుకు ప్రయత్నించడు.



అయితే అతని పనిభారాన్ని జాగ్రత్తగా సమన్వయం చేయాల్సిన బాధ్యత మాపై ఉంది. అతను అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి కావాల్సిన ఫిట్‌నెస్‌తో ఉన్నాడా? అనేది మేం నిర్ధారించుకోవాలి. కొన్నిసార్లు అతను ఆడటానికి సిద్ధంగా ఉన్నా.. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా రెస్ట్ ఇవ్వాల్సి ఉంటుంది.'అని ర్యాన్ టెన్ డస్కాటే చెప్పుకొచ్చాడు. మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో టెస్ట్‌తో చివరి మ్యాచ్‌కు సంబంధించిన బౌలింగ్ కాంబినేషన్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ర్యాన్ టెన్ తెలిపాడు. 'మ్యాచ్ టైమ్ వరకు బౌలింగ్ కాంబినేషన్‌పై తుది నిర్ణయం తీసుకుంటాం. ముఖ్యంగా అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించే విషయాన్ని పరిశీలుస్తున్నాం. అతను మా ప్రణాళికలో ఉన్నాడు. కానీ పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తరహాలోనే సిరాజ్ ఎప్పుడూ ఎక్స్‌ట్రా ఓవర్ వేసేందుకు సిద్ధంగా ఉంటాడు. ఇలాంటి అటిట్యూడ్‌తో ఉండే ఆటగాళ్లు చాలా అరుదు. కొన్నిసార్లు సిరాజ్ బాధ్యత తీసుకునే ప్రయత్నం చేసినా.. అడ్డుకోవాల్సిన బాధ్యత మేనేజ్‌మెంట్‌పై ఉంది.'అని ర్యాన్ టెన్ డస్కాటే తెలిపాడు. 2023 నుంచి టీమిండియా 27 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా ఇందులో సిరాజ్ 24 మ్యాచ్‌లు ఆడాడు. అతను ఇప్పటి వరకు 569.4 ఓవర్లు బౌలింగ్ చేశాడు. మరే భారత బౌలర్ కూడా ఇన్ని ఓవర్లు వేయలేదు. ఈ రెండేళ్ల సమయంలో ప్రపంచ క్రికెట్‌లో సిరాజ్ కంటే ముందు ప్యాట్ కమిన్స్(721.2 ఓవర్లు), మిచెల్ స్టార్క్(665.1) మాత్రమే ఎక్కువ బౌలింగ్ చేశారు. ఈ గణంకాలే సిరాజ్ ఫిట్‌నెస్‌కు అద్దం పడుతున్నాయి.



# మళ్లీ పెరుగుతున్న కోవిడ్ కేసులు : నలుగురు మృతి



**న్యూఢిల్లీ :**

దేశవ్యాప్తంగా మళ్లీ కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 752 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. ఇక శుక్రవారం ఒక్కరోజే కరోనా వల్ల నలుగురు మృతి చెందారు. నిన్నటి కంటే ఈరోజుకి 423 యాక్టివ్ కేసులు పెరిగాయి. కేరళ, కర్ణాటక రాష్ట్రాలలోనే యాక్టివ్ కేసులు పెరిగాయి. కేరళలో 266, కర్ణాటకలో 66 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో శనివారానికి ప్రస్తుతం దేశంలో 3,420 యాక్టివ్ కేసులున్నాయని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. కాగా భారత్‌లో జెఎన్.1 సబ్ వేరియంట్ వ్యాప్తి పెరుగుతుండడంతో ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోవాలో ఇప్పటివరకు 21 వేరియంట్ కేసులు నమోదయ్యాయి. ఇక కేరళలో కరోనా కేసులు అత్యధికంగా నమోదవుతున్నాయి. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో 2,872 యాక్టివ్ కేసులు ఉన్నాయి. గడచిన 24 గంటల్లో 565 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయని ఆరోగ్యశాఖ తెలిపింది.

# నేటి నుంచి నంది నాటకోత్సవాలు

## గుంటూరు విజ్ఞాన మందిరంలో ఏర్పాట్లు

**గుంటూరు జిల్లా ప్రతినిధి :**

రాష్ట్ర స్థాయి నంది నాటకోత్సవాలు శనివారం నుంచి గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వారం పాటు జరగనున్నాయి. 73 అవార్డుల కోసం 38 నాటక సమాజాలు 1200 మంది నటీనటులు పోటీపడనున్నారు. ఈ ఉత్సవాలను మంత్రి చెన్నుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రారంభించనున్నారు. నాటక ప్రదర్శనలు పరిశీలించి వాటికి స్వర్ణ, రజత, కాంస్య నందుల విజేతలను ఎంపిక చేయడానికి 15 మంది న్యాయ నిర్ణేతలు హాజరుకానున్నారు. శనివారం ఉదయం 11 గం. 'శ్రీ కాళహస్తీశ్వర మహత్యం' (పద్య నాటకం), మధ్యాహ్నం 2.30కు 'ఎర్ర కలువ', సాయంత్రం ఐదుగంటలకు 'నాన్నా%ా% నేనొచ్చేస్తా%ా%', 6 .30కు శ్రీ రామ భక్త తులసీ దాసు (పద్య నాటకం) ప్రదర్శించనున్నారు. కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ టి.విజరు కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లు జరగనున్నాయి. నంది నాటకోత్సవాల సందర్భంగా గుంటూరు కలెక్టరేట్‌లో ఎన్‌టిఆర్ రంగస్థల పురస్కారం, డాక్టర్ వైఎస్ఆర్ రంగస్థల పురస్కారానికి విజేతల ఎంపిక కోసం మొత్తం 27 మంది న్యాయనిర్ణేతలు సమావేశమై విజేతలను ఎంపిక చేశారు. ఎన్‌టిఆర్ రంగస్థల అవార్డు 2022 సంవత్సరానికి డా. మీగడ రామలింగ స్వామిని, డా. వైఎస్ఆర్ అవార్డు 2023 సంవత్సరానికి కాకినాడ యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ ఎంపిక అయినట్టు ఫిలిం డెవలప్‌మెం ట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణమురళి శుక్రవారం రాత్రి మీడియాకు వెల్లడించారు.

# క్యాబేజీ ఉత్పరివర్తనంలో పరివర్తనమా..!

క్యాబేజీ మొక్క డిఎన్ఏలోని ఒక చిన్న భాగాన్ని తొలగించడం ద్వారా తెగుళ్ళు రాకుండా పంట దిగుబడిని పెంచవచ్చని, ఇటీవల పరిశోధకులు వెల్లడించారు. బీజింగ్‌లోని చైనీస్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్‌కు చెందిన స్టేట్ కీ లేబొరేటరీ ఆఫ్ వెజిటబుల్ బయోబ్రీడింగ్ పరిశోధకుల ఫలితం విస్తారమైన పంటకు నాంది పలికింది. ఇప్పుడు మనం చూస్తున్న బిటి విత్తనాల కారణంగా మనకెదురవుతున్న నష్టం వీటి ద్వారా ఉండదని శాస్త్రవేత్తలు హామీ ఇస్తున్నారు. మరి అదేమిటో తెలుసుకుందాం. మన దేశంలో పూర్వం నుంచి సాంప్రదాయ వ్యవసాయం ఆనవాయితీ. అంటే పంట దిగుబడిలోంచి కొన్ని విత్తనాలను మరుసటి సంవత్సరం పంటకోసం దాచుకుని వాడుకోవటమే. కానీ 2002 నుంచి బిటి విత్తనాల ద్వారా అధిక దిగుబడి వస్తుందనే ఆశతో రైతు బిటి విత్తనాలనాశ్రయించడంతో ఇప్పుడు వ్యవసాయమే నిస్సారమైపోయింది. మరి ఇప్పుడు చెప్పేదీ హైబ్రిడు విత్తనాల గురించే కదా.. అంటే ఒక తేడా ఉంది అంటున్నారు నిపుణులు. బిటి విత్తనాలంటే విత్తనం లోపలికి టాక్సిన్ ప్రోటీన్‌ను ఇంజెక్ట్ చేస్తారు. దాంతో పంట తయారైనప్పుడు కీటకాలు వాటిని తినలేవు. అయితే ఇప్పుడు ఈ బయో బ్రీడింగ్‌లో ఎలాంటి టాక్సిన్ మొక్కకు చేరదు. ఒక జన్యుభాగాన్ని తొలగించడం ద్వారా పంట దిగుబడిని పెంచవచ్చునన్నది ఈ ప్రయోగ ఫలితంగా చెబుతున్నారు పరిశోధకులు.



**న్యూక్లియోటైడ్ బేసెస్..**

డిఎన్ఏ అణువు రెండు పొడవాటి తంతువులను కలిగి ఉంటుంది. ప్రతి తంతువు న్యూక్లియోటైడ్ బేసెస్ అని పిలువబడే నాలుగు సమ్మేళనాలతో కూడి ఉంటుంది. అవి ఎడినిన్, సైటోసిన్, గ్వానైన్, థైమిన్‌లు. వీటిద్వారా ఏర్పడే రసాయన బంధాలను హైడ్రోజన్ బంధాలు అంటారు. ఎడినిన్, థైమిన్ ఒకతంతువుపై, గ్వానైన్, సైటోసిన్ బేస్‌పెయిర్స్ అంటాము. ఇవి డిఎన్ఏ తంతువులను విడిపోకుండా కలిపి ఉంచుతాయి.క్యాబేజీ మొక్క (బ్రాసికా ఒలేరేసియా) జన్యువు 18 క్రోమోజోమ్‌లు, 1.06 బిలియన్ బేస్-జతలను కలిగి ఉంటుంది. ప్రతి కణం ఒక్కొక్కటి రెండు చొప్పున తొమ్మిది జతలను కలిగి ఉంటుంది. రెండు క్రోమోజోమ్‌ల జతల్లో, ఒక క్రోమోజోమ్ పుప్పొడి నుండి వస్తుంది. ప్రతి క్రోమోజోమ్ జతలోని డిఎన్ఎ ఒకే విధమైన బేస్-జతల క్రమాన్ని కలిగి ఉంటుంది.

**హైబ్రిడైజేషన్..**

జతలోని క్రోమోజోమ్‌లలో ఒకదానిలో మాత్రమే ఉత్పరివర్తన జన్యువు ఉన్నట్లయితే, మొక్క పుప్పొడిని తయారుచేయదు. రెండు క్రోమోజోమ్‌లలో ఉంటేనే పుప్పొడి తయారై, పరివర్తన చెందుతుంది. అధిక సామర్థ్యం కలిగిన పురుష-స్టెరైల్ ఉత్పరివర్తన జన్యువుల ద్వారా హైబ్రీడ్ విత్తనాలు ఏర్పడతాయి. ఈ ప్రక్రియలో పుప్పొడి తయారయేటప్పుడు ప్రోటీన్ స్థాయి క్రమంగా ఉంటుంది. బేస్-పెయిర్‌ను తొలగించడం ద్వారా క్యాబేజీ పంటలో హైబ్రీడ్ విత్తనాలను ఉత్పత్తి చేయవచ్చు. ఆ తొలగించిన జన్యువు పేరు వీర-షస1. ఈ జన్యువును జూఖీ ప్రోటీన్ బంధిస్తుంది. అలా బంధింపబడిన సమయంలో ప్రొటీన్ తయారు కాకపోయినా, పుప్పొడిని కప్పి ఉంచకపోయినా ఆ జన్యువు సామర్థ్యాన్ని కోల్పోతుంది. అంటే వంధ్యత్వం వస్తుంది. వీర-షస1 ప్రోటీన్ స్థాయి సమతుల్యంగా ఉంటే ఉత్పరివర్తన సక్రమంగా జరిగి పంట దిగుబడి అధికంగా ఉంటుంది.ఇవి సహజ ఫలదీకరణ ద్వారా ఏర్పడిన విత్తనాల కంటే బలమైన మొక్కలను ఉత్పత్తి చేస్తాయి. ఎందుకంటే కృత్రిమ ఫలదీకరణ లేదా హెటిరోసిస్ వలన త్వరగా, బలంగా పెరిగేందుకు కావలసిన పోషకాలు మొక్కకు అందుతాయి. అయితే హైబ్రిడ్ మొక్కలు విత్తనాలనివ్వవు. సహజంగా ఫలదీకరణ చెంది, ఏర్పడిన విత్తనాలే మరల మొలకెత్తుతాయి. కానీ ఈ ఉత్పరివర్తన ద్వారా ఏర్పడిన విత్తనాలు వంధ్యత్వాన్ని పొందకుండా స్థిరంగా ఉంటాయని కొత్త అధ్యయనాలు వివరిస్తున్నాయి. అదే భవిష్యత్తులోనూ కొనసాగితే ఉత్పరివర్తన వంగడాల ద్వారా మంచి దిగుబడి పంటలను ఆశించగలం.

# సైన్స్ వైపు మళ్లిద్దాం..!

సైన్స్ అనేది నిత్యజీవితంలో ఒక భాగం. కానీ అది వాస్తవమని తెలిసినా.. మన ఆలోచనలు మాత్రం అశాస్త్రీయంగానే ఉంటాయి. ప్రతి మనిషి తనకు తెలియకుండానే సైన్సును ఆచరిస్తూనే ఉంటాడు. కానీ ఆ వైపుగానే మనం కొనసాగాలని చెబితే.. అంగీకరించేవారు తక్కువ. సైన్స్ లేనిదే జీవం లేదు. అందుకే ముందు పెద్దవాళ్లుగా మనం ఆ వైపు ఆలోచిస్తూ.. పిల్లల్ని సైన్స్ వైపు మళ్లించడం అవసరం.. ఆవశ్యం..నేడు మన చుట్టూ అనేక అశాస్త్రీయ ఆలోచనలు చుట్టుముట్టి ఉన్న తరుణంలో.. పిల్లల్ని సైన్స్ వైపు అడుగులు వేయించడం అవసరం. అందుకు ముందు పెద్దల ఆలోచనల్లో మార్పు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మనం మూఢ నమ్మకాల నుంచి బయటపడకుండా పిల్లల్ని ఆవైపు మళ్లించలేము.



**అపోహలు కల్పించొద్దు..**

లేనివి ఉన్నట్లు.. ఉన్నవి లేనట్లు చెప్పడం అస్సలు చేయకూడదు. పిల్లలకు దెయ్యాల గురించి చిన్నప్పటి నుంచి కథల్లో చెప్తుంటాం. అవి లేవన్న వాస్తవం మనం ముందు అవగాహన చేసుకోవాలి. అలాంటి అభూత కల్పనల్ని వాస్తవమన్నట్లు చిత్రీకరించే భావజాలం పిల్లల్లో కలిగించవద్దు. అవి లేవనీ, కల్పన మాత్రమే అనేది చెప్పాలి. అలా చెప్పక పోతే పిల్లలు రాత్రివేళల్లో భయపడుతుంటారు. ఒంటరిగా బాత్రూమ్‌కి వెళ్లడానికీ వణికిపోతారు. అందులోనూ దెయ్యం అంటే తెల్లని దుస్తుల్లో ఉందని చెప్పడం మరింతగా అపోహలు కలిగించడమే. దీనివల్ల పిల్లలు చీకట్లో ఎవరైనా తెల్లని దుస్తుల్లో వస్తుంటే, దెయ్యమనే భ్రమపడతారు. అందుకే పిల్లలకు ఇలాంటి అపోహలు కల్పించవద్దు.

**అసత్యాలు చెప్పకండి..**

పిల్లలకు పిల్లి ఎదురైతే కీడు జరుగుతుందని, ఎవరైనా తుమ్మితే వెళ్లడం ఆగిపోవాలని.. అలా చేయకపోతే వెళ్లే పని అవ్వదని చెప్పడం సరికాదు. పిల్లిని చూడటానికి కీడు జరగడానికి ఎలాంటి సంబంధం లేదు. అలాంటి అసత్యాలు పిల్లలకు చెబితే పనులపై అలసత్వం ఏర్పడుతుంది. అలాగే తుమ్ము రావడానికి మనం వెళ్లేదానికీ పొంతనే లేదు. సమయానికి వెళ్లకపోతే పనులు జరగకపోవడం ఖాయం. అంతేగానీ తుమ్ములతో కూర్చుంటే అసలుకే పనికాదు. ఇలాంటివి పిల్లలకు చిన్నప్పటి నుంచి చెప్పడం వల్ల మూఢనమ్మకాలను నేర్పించినవారమవుతాం. గ్రహణాల గురించి కూడా పెద్దలం చాలా అపోహలకు లోనవుతుంటాం. అవే పిల్లలకు నేర్పిస్తూ ఉంటాం. ఇందులో సైన్స్ తెలుసుకుని, పిల్లలకు చెప్పండి.

**వక్రీకరణలు ఆపండి..**

పిల్లలకు ఈ రోజుల్లో మూరు?లు చెప్పే మాటల్ని పట్టుకుని వక్రీకరణలు వాస్తవంగా చెప్పకండి. అవి పక్కా వక్రీకరణలే. ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే జరిగిందనీ, విమానాలు కూడా అప్పుడే కనిపెట్టారనే మాటలన్నీ బూటకాలే. ప్రజల్ని పక్కదారి పట్టించేవిలాంటి అభూతకల్పనలను మీరూ నమ్మకండి.. పిల్లలకీ చెప్పకండి.. ఇలాంటి వక్రీకరణలను ఎండగట్టాలి.

**ప్రయోగాలకు నిలబడాలి..**

ఏదైనా ప్రయోగాలకు నిలబడాలి. నిరూపితం కానివి అబద్ధాలే. అందుకే మీరు నిర్ధారణకు రావాలన్నా.. ఎవరేమి చెప్పినా ప్రయోగానికి నిలిస్తేనే నమ్మండి. అదే విషయం పిల్లలకూ చెప్పండి. ఏదైనా చెప్పినప్పుడు అది ఎలాగో నిరూపించమని నిలదీయాలి. సైన్స్ ఎప్పుడూ పరిశోధనలతో తేటతెల్లం చేసినవే చెప్తుంది. భూమి ఏర్పడిన దగ్గర నుంచి.. ఆకాశం, నీరు అన్నీ మీకు తెలియకపోతే తెలియదని చెప్పండి. అంతేగానీ.. లేనిపోనివి కల్పించి చెప్పకండి. వర్షం ఎందుకు? ఎలా? ఎక్కడ నుంచి అంటే.. చాలామంది తల్లిదండ్రులు దేవుడు స్నానం చేస్తున్నాడనీ, మూత్రం పోసుకుంటున్నాడనీ కథలు చెప్తుంటారు. కానీ వర్షం ఎలా? ఎందుకు? ఎక్కడ నుంచి పడుతుందో తెలిసినా చెప్పరు. ఇదే పిల్లల్ని మూరు?లుగా, తెలియనివారిగా తయారుచేస్తుంది.మనిషి పుట్టుక కూడా ఎలా జరిగిందో మనకు తెలుసు. కానీ ఆ జీవ పరిణామక్రమాన్ని మాత్రం పిల్లలకు చెప్పం. దీనివల్ల పిల్లలు సైన్సు కన్నా.. ఇలాంటి అపోహల్నే నమ్ముతూ ఎదుగుతారు. కొందరు పిల్లల్ని చిన్నప్పటి నుంచి ప్రశ్నిస్తుంటారు. మన దగ్గర సరైన సమాధానం లేనప్పుడు.. వాళ్లను నోరుమూయిస్తుంటాం. అది సరికాదు. తెలియంది తెలుసుకుని చెప్పండి. తెలియకపోతే అది పిల్లల వద్ద ఒప్పుకోండి. అంతేగానీ.. విసుక్కుని వాళ్ల జిజ్ఞాసను అణచివేయొద్దు. శాస్త్రీయంగా ఆలోచిస్తేనే మానవుడు మొన్న చంద్రయాన్-3 వరకూ ఎదిగాడు. అంతరిక్షంలోకి వెళ్లగలిగాడు. ఈ రోజు మనమంతా ఇలా ఉన్నామంటే సైన్స్ వల్లే. ఎలాంటి రోగాలకైనా మందులు కనిపెట్టగలుగుతున్నారంటే సైన్స్ కారణం.

# కళ్లకు గంతలతో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసన



**మన్యం :**

రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారంతో నాలుగో రోజుకు చేరింది. ప్రతిపక్ష హోదాలో పాదయాత్ర సందర్భంగా %ా% జగన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ రెగ్యులర్ చేస్తానన్న హామీని అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, 4 నెలల పెండింగ్ వేతనాలు తక్షణం చెల్లించాలని, పీఎఫ్, ఈ.ఎస్.ఐ అమలుచేయాలని ఉద్యోగులంతా నినాదాలు చేశారు. మన్యంలో సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులంతా నల్లటి రిబ్బన్లతో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు.

# 12వ రోజు కొనసాగుతోన్న అంగన్వాడీల నిరవధిక సమ్మె

**అమరావతి :**

తమ సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో 12వ రోజుకు చేరుకుంది. కనీస వేతనం అమలు చేయాలని, అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే కార్యక్రమాన్ని వివిధ రూపాలలో ఉద్రిక్త చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చెవిలో పూలు పెట్టుకొని పలుచోట్ల ధర్నా నిర్వహించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక






# దీపికా పదుకొణెకు హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ అవార్డు..

బాలీవుడ్ ముద్దుగుమ్మ దీపికా పదుకొణే గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఓం శాంతి ఓం సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ తన మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. బ్యాక్ టూ బ్యాక్ వరుస హిట్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఇటీవల వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్న ఈ భామ తెగ వార్తలలో నిలుస్తుంది. ఆ మధ్య సందీప్ రెడ్డి వంగా, దీపికా మధ్య చిన్న పాటి కోల్డ్ వారే నడిచింది. స్పిరిట్ కోసం దీపికాని సందీప్ సంప్రదించగా, ఆమె పలు కారణాలతో తప్పుకుంది. అయితే అల్లు అర్జున్– అట్లీ సినిమాకి మాత్రం దీపికానే కథానాయికగా ఎంపికైంది. బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకూ తన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి దీపికా పదుకొణె అరుదైన గౌరవం పొందారు. ఆమెకు "హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ అవార్డు" లభించింది. మోషన్ పిక్చర్ క్యాటగిరీలో హాలీవుడ్ ఛాంబర్ దీపికాని ఎంపిక చేశారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హాలీవుడ్ బులేవార్డ్‌పై ఆమె పేరుతో త్వరలోనే ఒక స్టార్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇది చాలా అరుదైన అవకాశం. ప్రపంచవ్యాప్తంగా సినీ, సంగీత, టెలివిజన్, థియేటర్ రంగాల్లో ఎంతో ప్రతిష్ఠతో నిలిచే ఈ వాక్ ఆఫ్ ఫేమ్ జాబితాలో చేరడం ఒక గొప్ప గౌరవం. దీపికా ఈ గుర్తింపును పొందిన మొదటి జెనరేషన్ ఇండియన్ నటీమణుల్లో ఒకరిగా నిలిచారు.







# త్రివిక్రమ్‌ని టార్గెట్ చేస్తూ మరోసారి పూనమ్ సెటైర్స్

ఎప్పటి నుండో త్రివిక్రమ్–పూనమ్ కౌర్ మధ్య కోల్డ్ వార్ నడుస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. గత కొన్నేళ్లుగా ఈ ఇద్దరి మధ్య ఉన్న దూరం, విమర్శలు, పరోక్ష సెటైర్లు ఇండస్ట్రీలో చర్చకు దారితీస్తూనే ఉన్నాయి. కానీ ఈ వివాదానికి అసలు మూలం ఏంటి? పూనమ్‌కు జరిగిన అన్యాయం ఏమిటి? త్రివిక్రమ్‌పై ఆమెకు ఎందుకంత వ్యతిరేకత చూపిస్తుంది? అనే ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదు. ఒకప్పుడు పరోక్షంగా "గురూజీ" అంటూ కామెంట్లు చేసిన పూనమ్, తర్వాత నేరుగా త్రివిక్రమ్ పేరు ప్రస్తావిస్తూ ఘాటైన విమర్శలు చేసింది. జల్సా సినిమా సమయంలో జరిగిన ఘటనల నేపథ్యంలో త్రివిక్రమ్ తనను పట్టించుకోలేదని, ఆఫర్లు ఇవ్వనందుకే అలా చేస్తుందని కొందరు వ్యాఖ్యానించారు. దానిపై స్పందించిన పూనమ్ ఎప్పుడూ అవకాశాల కోసం నేను ఎవరినీ వేధించలేదు, రిజెక్ట్ చేసిన సినిమాలే ఎక్కువ అని పేర్కొన్నారు. త్రివిక్రమ్‌పై గతంలో 'మా' అసోసియేషన్‌కి ఫిర్యాదు చేశానని పూనమ్ కౌర్ స్వయంగా వెల్లడించారు. అందుకు సంబంధించిన ఆధారాలను ఇటీవలే సోషల్ మీడియాలో కూడా షేర్ చేశారు. కానీ ఉన్నత స్థాయిలో ఉన్న దర్శకుడిపై అసోసియేషన్ చర్యలు తీసుకుందా? ఆమె ఆరోపణలకు పక్కా ఆధారాలున్నాయా? అనే విషయాల్లో ఇంకా స్పష్టత లేదు.



# 'అఖండ-2'తో తెలుగు ఎంట్రీ

సల్మాన్‌ఖాన్ 'బజరంగీ భాయిజాన్' చిత్రంలో బాలనటి మున్ని పాత్ర ద్వారా దేశవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకుంది హర్షాలీ మల్హోత్రా. ప్రస్తుతం కొన్ని హిందీ చిత్రాలు చేస్తున్న ఈ భామ 'అఖండ–2' చిత్రంతో తెలుగులో ఎంట్రీ ఇస్తున్నది. ఈ సినిమాలో ఆమె జనని అనే కీలక పాత్రలో కనిపిస్తుందని చిత్రబృందం తెలిపింది. బుధవారం హర్షాలీ మెహతా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె సంప్రదాయ వస్త్రధారణలో చిరునవ్వులు చిందిస్తూ కనిపిస్తున్నది. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ–2' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మాతలు. సంయుక్త కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. దసరా కానుకగా సెప్టెంబర్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, నిర్మాణ సంస్థ: 14రీల్స్ ప్లస్, రచన–దర్శకత్వం: బోయపాటి శ్రీను.



# విజయాలుంటేనే ఇక్కడ విలువిస్తారు!

'నేను కొంచెం గట్టిగా మాట్లాడితే దిల్‌రాజుకు ఆటిట్యూడ్ వచ్చిందంటారు. హీరో నితిన్‌తో చేసిన రీసెంట్ ఇంటర్వ్యూలో తనలోని గుడ్, బ్యాడ్ క్వాలిటీస్ ఏంటో చెప్పమని నితిన్ నన్నడిగాడు. 'అల్లు అర్జున్‌కంటే నువ్వే ముందు కెరీర్ మొదలుపెట్టావ్..కానీ ఆయన రేంజ్‌కు వెళ్లలేకపోయావు' అని ఓ శ్రేయోభిలాషిగా నా మనసులోని మాటను చెప్పా. మా ఇద్దరి మధ్య ఉన్న అనుబంధం అలాంటిది. దానిని నెగెటివ్ కోణంలో చూడొద్దు' అన్నారు అగ్ర నిర్మాత దిల్‌రాజు. ఆయన నిర్మాణంలో నితిన్ కథానాయకుడిగా నటించిన 'తమ్ముడు' చిత్రం ఈ నెల 4న విడుదలకానుంది. శ్రీరామ్ వేణు దర్శకుడు. ఈ సందర్భంగా బుధవారం దిల్‌రాజు పాత్రికేయులతో ముచ్చటించారు. సినిమా విశేషాలతో పాటు ఇండస్ట్రీ తాజా పరిణామాలపై ఆసక్తికరమైన అంశాల్ని పంచుకున్నారు.



# సంగీత్ శోభన్ కొత్త చిత్రం

స్వీయ నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పతాకంపై నిహారిక కొణిదెల నిర్మిస్తున్న తాజా చిత్రం బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. సంగీత్‌శోభన్, నయన్‌సారిక జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి మానసశర్మ దర్శకురాలు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు నాగ్‌అశ్విన్ క్లాప్‌నివ్వగా, వశిష్ట కెమెరా స్విఛాన్ చేశారు. ఫాంటసీ, కామెడీ జోనర్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని, కథ, కథనాలు వైవిధ్యంగా ఉంటాయని చిత్రబృందం తెలిపింది. ఈ నెల 15 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతామని నిర్మాత నిహారిక కొణిదెల తెలిపారు. వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, అశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రాజు ఎదురోలు, సంగీతం: అనుదీప్‌దేవ్, స్క్రీన్‌ప్లే, సంభాషణలు: మానసశర్మ, మహేష్ ఉప్పాల, నిర్మాత: నిహారిక కొణిదెల, దర్శకత్వం: మానసశర్మ.



# 'వార్-2'కోసం కొత్తవ్యూహం

హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్–2' ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన టీజర్ అంచనాల్ని రెట్టింపు చేసింది. ఈ సినిమాలో ఎన్టీఆర్ 'రా' గూఢచారి పాత్రలో కనిపించనున్నారు. ఇదిలా ఉండగా ఈ సినిమా ప్రమోషన్స్ విషయంలో నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిల్మ్స్ కొత్త వ్యూహంతో ముందుకురానుంది. ప్రచార కార్యక్రమాల్లో ఇద్దరు హీరోలు కలిసి పాల్గొనబోరని చెబుతున్నారు. ఇద్దరు విడివిడిగా ఈవెంట్స్‌కు హాజరవుతారట. ఈ పాన్ ఇండియా చిత్రానికి ఇద్దరు సూపర్‌స్టార్స్ ప్రధానాకర్షణగా నిలిచారని, వారిద్దరిని తెరపై చూస్తేనే ప్రేక్షకులకు థ్రిల్ ఉంటుందనే ఉద్దేశ్యంతో యష్‌రాజ్ ఫిల్మ్స్ ఈ కొత్త ప్రచార వ్యూహాన్ని అమలు చేయబోతున్నదని తెలిసింది. తొలిభాగం 'వార్' విషయంలో కూడా ఇదే స్ట్రాటజీని ఫాలో అయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఎన్టీఆర్–హృతిక్‌రోషన్ ప్రత్యర్థుల పాత్రల్లో కనిపించనున్నారు.

# నిధుల్లేక నీరసం

## ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టుల పనులు ఐదేళ్లలో కేటాయింపులు ఘనం..ఖర్చు స్వల్పమే

: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రభుత్వం విస్మరించింది. తమ పార్టీ అధికారంలోకి రాగానే ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సాగునీటి ప్రాజెక్టులన్నిటినీ అటకెక్కించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం నుండి కరువు ప్రాంతాలకు జలకళను పంచే హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగరి స్రవంతి, రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టు, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఇలా ప్రతి ప్రాజెక్టు నిర్మాణం ఈ ఐదేళ్లకాలంలో నిధుల్లేక నీరసించిపోయాయి. బడ్జెట్ కేటాయింపుల్లో రూ.61,573 కోట్లు చూపినా.. రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. తాము అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్టును సత్వరం పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ చేసింది లేదు. పునరావాసానికి నిధులివ్వని కేంద్రాన్ని నిలదీసింది లేదు. రెండు దశలుగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి దశకు సంబంధించి 41.15 మీటర్లు వరకూ వుండే పునరావాసానికి కూడా నిధులివ్వలేదు. 2019 నాటికి పూర్తి చేస్తామని టిడిపి ప్రభుత్వం చెబితే, 2021 నాటికి పూర్తి చేస్తామని వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు చేసినా.. 2026 నాటికి గానీ మొదటి దశ పనులు పూర్తికావని కేంద్ర ప్రభుత్వం ఏకంగా పార్లమెంటులో ప్రకటన చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పోలవరం ప్రాజెక్టును అటకెక్కించి నట్లే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసింది. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండు టన్నెల్ నిర్మాణాలు పూర్తయినా పునరావాసానికి సంబంధించి భూసేకరణ కోసం రూ.1,100 కోట్లు చెల్లించక పోవడంతో నీరు ఎప్పుడు వస్తుందనేది ప్రశ్నార్ధకంగా మారింది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజె క్టును అటకెక్కించేశారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి రెండో దశ విస్తరణ పనులను ప్రారంభించ కుండా కాంట్రాక్టరు మొండికేశారు. పనులు చేస్తే బిల్లులు రావనే కారణంతో చాలా పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు చేయని



పరిస్థితి వుంది. కొత్త ప్రాజెక్టులను అటకెక్కిం చడమే కాదు.. వున్న ప్రాజెక్టుల నిర్వహణకు నిధులివ్వలేదు. అలాగే పులిచింతల ప్రాజెక్టు, పించా డ్యామ్, అన్నమయ్య, గుండ్లకమ్మ తదితర ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

### ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను




తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

# 'కొల్లేరు'పై కల్లబొల్లి మాటలు !

## ప్రజలను మోసగిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు


: కొల్లేరు ప్రజలను మరోసారి మోసగించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. ఓట్ల కోసం నిస్సిగ్గుగా మాయమాటలు చెబుతున్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని, అక్కడి ప్రజలను ఆదుకుంటామని చెప్పి మళ్లీ హామీలు గుప్పిస్తున్నాయి. కొల్లేరు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపకుండా వంచించడంలో ప్రధాన ముద్దాయి బిజెపినే. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీకి కాంటూరు కుదింపు ఏమంత కష్టం కాదు. మాతోనే కొల్లేరు సమస్య పరిష్కారమంటూ కైకలూరు బిజెపి అభ్యర్థి మళ్లీ చెప్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొల్లేరు ప్రాంతం 77 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. కొల్లేరులో బెడ్, బెల్ట్ గ్రామాలు 120కుపైగా ఉన్నాయి. ఈ గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజలు కొల్లేరుపై ఆధారపడి జీవిస్తున్నారు. కొల్లేరులో సంప్రదాయ పద్ధతిలో రైతులు వరి సాగు చేసేవారు. జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో కొల్లేరు గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి భూములను పంపిణీ చేశారు. భూములు చేపల చెరువులకు అనుకూలంగా ఉంటాయంటూ ప్రభుత్వమే బలవంతంగా చేపల చెరువులు తవ్వించింది. అయితే, 2005లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కొల్లేరులోని చేపల చెరువులన్నింటినీ బాంబులు పెట్టి ధ్వంసం చేశారు. కొల్లేరు భూములనే కాకుండా దాదాపు పది వేల ఎకరాల్లోని పట్టా భూముల్లోని చెరువులను ధ్వంసం చేయడంతో అప్పటి నుంచి కొల్లేరు ప్రజల బతుకులు దుర్భరంగా మారాయి. ఉపాధి లేక కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వలస వెళ్లి బతుకులు నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, బిజెపి కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. భీమవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోడీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, కైకలూరు ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌ను ప్రజలు గెలిపించారు. సర్వేల పేరుతో హడావుడి చేయడం తప్ప, కొల్లేరు ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోలేదు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలోని టిడిపి, బిజెపి ప్రభుత్వం అప్పట్లో చేతులు దులుపుకుంది. ధ్వంసం చేసిన పట్టా భూములను రైతులకు అప్పగించలేదు. అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నా బాధిత ప్రజలకు నేటికీ న్యాయం జరగలేదు.

### ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో వైసిపి వెన్నుపోటు !

2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తామంటూ వైసిపి హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చాక మూడో కాంటూరు కుదింపుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయింది. కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీనీ గాలికొదిలేసింది. మూడో కాంటూరుకు కుదింపును పక్కనపెట్టి ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కొల్లేరు ప్రజలకు వెన్నుపోటు పొడిచేందుకు సిద్ధమైంది. కొల్లేరును పదో కాంటూరు వరకూ విస్తరించేందుకు ఏరియల్ సర్వే నిర్వహించడంతోపాటు మండల కేంద్రాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసింది. దాదాపు మరో 80కుపైగా గ్రామాలను ఎకోసెన్సిటివ్ జోన్‌లోకి చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించింది. ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోలేదు.

### మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత మాటలు

ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. పొత్తులో భాగంగా కైకలూరులో బిజెపి పోటీ చేస్తోంది. 2014లో గెలుపొందిన కామినేని శ్రీనివాస్‌కే మరోసారి టికెట్ దక్కింది. అప్పుడు ఐదేళ్లపాటు కొల్లేరు ప్రజలను మోసగించిన బిజెపి అభ్యర్థి%ా% కొల్లేరు సమస్య మాతోనే పరిష్కారమంటూ ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. వైసిపి, టిడిపి కూడా కొల్లేరు ప్రజలను మరోసారి మాటమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్నాయి. ఈ



# అందరి కోసం.. ఓ యంగ్ సైంటిస్ట్!

**ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి.గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే.. హైదరాబాద్‌లోనివైద్య విద్యార్థులకు తాను తెలుసుకున్న విషయాలను బోధిస్తున్నది. ఆ సేవలకు గానుఇటీవల ఢిల్లీ ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా యంగ్ సైంటిస్ట్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ కర్పూరం గోవతి నిఖల తన ప్రయాణాన్ని 'జిందగీ'తో పంచుకున్నదిలాఆడపిల్లలను గౌరవంగా చూసే వృత్తిలోనే స్థిరపడాలని చిన్నప్పటి నుంచీ ఉండేది. అంతటి గౌరవం వైద్యులకే దక్కుతుంది. డాక్టరు కనిపిస్తే జనం చేతులెత్తి మొక్కుతారు. మా తాతయ్య కూడా 'నువ్వు డాక్టర్ కావాలి. నేను నీకు తలుపు తీయాలి%ొ%' అని ఎప్పుడూ చెప్పేవారు. డాక్టర్ అయితే లేనివాళ్లకు సాయపడవచ్చనీ అనేవారు. అలా నా మనసులో వైద్యవృత్తి మీద గొప్ప భావన ఏర్పడింది. అయితే, ఎంబీబీఎస్ చదవడం కష్టమని నా తల్లిదండ్రుల అభిప్రాయం. నాకేమో మెడికల్ ఫీల్డ్‌కు రావాలని కోరిక. అందుకే, ఎలాగోలా ఇంట్లో వాళ్లను ఒప్పించి ఉస్మానియా యూనివర్సిటీలో ఆడియాలజీ కోర్సులో చేరాను.**





అక్కడే పీజీ కూడా పూర్తి చేశాను. వెంటనే, మేదాంత హాస్పిటల్స్ నుంచి ఫోన్ వచ్చింది. మన దేశంలో ఎయిమ్స్ తర్వాత అంతపెద్ద దవాఖాన అదే. ఉద్యోగమే కాదు, రీసెర్చ్ చేసేందుకు కూడా ఎన్నో అవకాశాలు ఉంటాయి. కానీ అది ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో ఉంది. అంత దూరమంటే ఇంట్లో ఒప్పుకోరని భయం. అందుకే, ఢిల్లీ చూద్దామన్నట్టు అమ్మమ్మను తీసుకొని వెళ్లాను. అక్కడికి వెళ్లాక ఆ వాతావరణం నాకెంతో నచ్చింది. దాంతో, అమ్మానాన్నలను ఒప్పించి చేరిపోయాను.

## ఆరువేల మందికి సేవ..

మేదాంత నా కెరీర్‌ను మలుపు తిప్పింది. రకరకాల సమస్యలతో పేషెంట్లు వచ్చేవారు. ముక్కులో నుంచి ఆహార పైపులు వేసుకున్న వాళ్లూ కనిపించేవారు. వాళ్లలో చాలామంది డిస్‌ఫేజియా అనే సమస్యతో బాధపడుతున్నారని అక్కడికి వెళ్లాకే తెలిసింది. డిస్‌ఫేజియా అంటే మింగడంలో ఇబ్బంది. నరాల సమస్యలు ఉన్నవాళ్లు, హృద్రోగులు, క్యాన్సర్ పేషెంట్లుఇలా చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటారు. ఇలాంటి ఇబ్బందినే తన చివరి దశలో తాతయ్య కూడా అను భవించారు. పక్షవాతం వచ్చాక ఆహారాన్ని మింగలేకపోయేవారు. ఇలాగే పైపు వేయాల్సి వచ్చింది. మేదాంతలోనూ అలాంటి వాళ్లు కనిపించేసరికి సమస్య మూలాలు తెలుసుకోవాలనే ఆత్రుత పెరిగింది. సంబంధిత కోర్సు చేశాను. తాతయ్యలాంటి చాలా మందికి సేవ చేసే అవకాశం వచ్చింది.

ఆ బాధ్యతలకు న్యాయం చేస్తూనే.. డిస్‌ఫేజియాకు సంబంధించి 35 దాకా పరిశోధన పత్రాలు సమర్పించాను. అవన్నీ వివిధ వైద్య పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఈ రీసెర్చ్ చేసే క్రమంలో పరిచయాలూ పెరిగాయి. వాటిని సమర్థంగా ఉపయోగించుకుని నలుగురికీ సాయం చేయాలనే ఆశయంతో గోవతి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాను. కొవిడ్ సమయంలో ఎన్నో ఆసుపత్రులకు ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు అందించాను. నాన్న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో రేషన్ డీలర్ కావడంతో, ఆ సర్కిల్ మొత్తంలోని డీలర్లకు కొవిడ్ కిట్స్ అందించాను. మిత్రుల సాయంతో వంద దాకా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించాను. గుండె, మోకాళ్ల చికిత్సలకు, ప్లాస్టిక్ సర్జరీలకు సాయం చేశాను. మా నాన్న దగ్గరికి వచ్చేవాళ్లంతా పేదలు కాబట్టి, వాళ్ల అవసరాలను బట్టి రకరకాల హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాను. మొత్తంగా నా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి ఆరువేల మందికి పైగా సేవలందించాను.

## అదే నా ఆశ

సెలవులకు ఇంటికొచ్చిన ప్రతిసారీ నేను మేదాంతలో నేర్చుకున్న వివిధ అంశాలను హైదరాబాద్‌లోని మెడికల్ స్టూడెంట్స్‌కు బోధిస్తుంటాను. ఉస్మానియా కాలేజీ, హెలెన్ కెల్లర్, స్వీకార్ ఉపకార్, ఏవైజేఎన్ఐహెచ్‌హెచ్‌లాంటి ఇన్‌స్టిట్యూట్స్ ఇందులో ఉన్నాయి. డిస్‌ఫేజియా చికిత్సలో ఏ వైపు నుంచి ఏ అవసరం ఉన్నా ఫోన్‌లో అందుబాటులో ఉంటాను. నాదైన రంగంలో ప్రతిభ కనబరిచినందుకు యంగెస్ట్ రీసెర్చర్ ఇన్ డిస్‌ఫేజియాగా ఇన్‌ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నాకు చోటు దక్కింది. ఢిల్లీకి చెందిన ఎన్జీవోలు ఇచ్చే భారత గౌరవ రత్న అవార్డు, యంగ్ సైంటిస్ట్ అవార్డు సహా చాలా పురస్కారాలు అందుకున్నాను. మన రాష్ట్రంలో డిస్‌ఫేజియాకు సంబంధించి ఒక ప్రభుత్వ విభాగం పెడితే.. దాని ద్వారా రోగులకు సేవలందించాలని నా ఆశ. దానివల్ల మరింత మందికి నా పరిశోధన ఫలితాలు అందుతాయి. అదే కనుక సాధ్య మైతే, నాకు దక్కిన అతి పెద్ద పురస్కారంగా దాన్ని భావిస్తాను. అంతకు మించిన ఆత్మసంతృప్తి ఉండదు.

# నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ వచ్చేస్తున్నాయ్!

## ట్రూక్ క్లారిటీ


హెడ్‌ఫోన్లు పెట్టుకుని పాటలు విన్నా, కాల్స్ మాట్లాడినా మనకు కావలసింది శబ్దంలో స్పష్టత. అది ఎంత బాగా ఉంటే మనం అంత హాయిగా ఎంజాయ్ చేయగలం. ఎలక్ట్రానిక్ సంస్థ ట్రూక్, 'క్లారిటీ 5' పేరుతో ఇటీవల ఒక హెడ్‌సెట్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చింది. మన మాటలు అత్యంత స్పష్టంగా వినిపించడం ఇందులోని ప్రత్యేకత. వీటిలో ఉండే సిక్స్ మైక్స్ ఎన్విరాన్‌మెంటల్ నాయిస్ కాన్సిలేషన్ టెక్నాలజీ చుట్టుపక్కల ఉన్న శబ్దాలు వినిపించకుండా మన మాట మాత్రమే వినిపించేలా చేస్తుంది. అవతలి గొంతునూ స్పష్టంగా వినగలిగేలా పని చేస్తుంది. దీనిలోని బ్లూటూత్ సాయంతో ఫోన్‌తో పాటు ట్యాబ్ లేదా కంప్యూటర్‌కు కూడా ఒకేసారి కనెక్ట్ అవ్వచ్చు. అంటే మనం ల్యాప్‌టాప్‌లో సినిమా చూస్తున్నాం. మరోవైపు కాల్ వచ్చింది. వెంటనే సినిమా ఆపి కాల్ మాట్లాడొచ్చన్నమాట. ఒకసారి చార్జింగ్ పెడితే పది గంటల పాటు పనిచేస్తుంది. ధర 1,499 రూపాయలు.



## షేర్వాణీ కొత్తగా

పండగలూ, ప్రత్యేక సందర్భాల కోసం ఆడపిల్లలకు బోలెడు డ్రెస్సులుంటాయి. లాంగ్ గౌన్లు గాగ్రాల నుంచి లంగావోణీ చీరల దాకా సందడి చేసే దుస్తులెన్నో వరసకడతాయి. కానీ కాస్త పెద్ద వేడుకకు కొత్తగా వేసుకోవాలంటే అబ్బాయిలకు అసలైన ఆప్షన్ షేర్వాణీ ఒక్కటే. దానికి కాస్త వెరైటీ జోడిస్తే ఎప్పుడూ వేసుకునే డ్రెస్సే కదా అనిపించదు. అందుకే జేడ్ బై ఎంకే సంస్థ 'ఆయాజ్ కోట్' పేరిట టూ పీస్ షేర్వాణీని రూపొందించింది. కుర్తీపై కోటు ఉన్నట్టుగా విభిన్నంగా కనిపించే దీనికి అడుగున కోటుకన్నా భిన్నమైన అస్తరును వేశారు. లోపలి, బయటి చొక్కాలకు ప్రత్యేకంగా కనిపించేలా పైపింగ్ చేశారు. దీనికి తెలుపు రంగు స్లిమ్‌ఫిట్ ప్యాంటు జోడించారు. మొత్తంగా చూడగానే ఫ్యాషనబుల్‌గా, విభిన్నంగా కనిపించే ఈ షేర్వాణీ సెట్ ధర రూ.96,400. ద్వారా కొనుగోలు చేయొచ్చు.

## డ్రోన్.. నీళ్ల అడుగున!





పక్షిలా గాలిలో విహరిస్తూ ఫొటోలూ, వీడియోలూ తీసే డ్రోన్‌లనే మనం చూశాం. కానీ నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ ఇప్పుడు వస్తున్నాయి. 'ఓషన్‌ఐ' పేరుతో యు కేన్ రోబోటిక్స్ సంస్థ రూపొందించిన డ్రోన్ అలాంటిదే. మహా సముద్రపు నీటి ఒత్తిడిని సైతం తట్టుకునే దీనికి 4కె రిజల్యూషన్ కెమెరాతో పాటు, హై, లో బీమ్‌ల ఎల్ఈడీ లైట్లు ఉంటాయి. దీనివల్ల సముద్రపులో లోతుల్లోమసకగా ఉండే చోట్లా వీడియోలు, ఫొటోలు తీయగలదు. 100 మీటర్ల లోతు వరకూ వెళ్లి, డైవర్లు కూడా చేరుకోలేని ప్రాంతాలను చూపించగలదు. 360 డిగ్రీల కోణంలో ఎటు కావాలంటే అటు తిరుగుతుంది. జాయ్ స్టిక్‌లాంటి రిమోట్ సాయంతో నియంత్రించవచ్చు. ఆ దృశ్యాలన్నీ ఫోన్ ద్వారా చూడొచ్చు. ఒకసారి చార్జింగ్ పెడితే అరగంట పాటు పనిచేస్తుంది. ఇందులో 64 జీబీ మెమరీ ఉంటుంది. దీనికి ఉండే చిన్ని చేతుల్లాంటి అమరిక సాయంతో చిన్నా చితకా వస్తువులను, లేదా అక్కడి నీళ్లను పైకి తీసుకురాగలిగే అవకాశం ఉంది. ధర రూ.4.6 లక్షలు. %ఎశీబఝఅతీశీఎశీఱఎం.ఔశీఎ% ద్వారా ఖరీదు చేయవచ్చు.

## లూయిూ విటోన్ నగ

ప్రముఖ ఫ్రెంచి లగ్జరీ ఫ్యాషన్ సంస్థ లూయిూ విటోన్ తనదైన శైలిలో నగలనూ తయారు చేస్తున్నది. ఇటీవల ఈ బ్రాండ్ నుంచి 'గ్రేస్' పేరిట విభిన్నమైన డిజైన్‌తో ఒక వజ్రాల నెక్లెస్ మార్కెట్లోకి వచ్చింది. బుగాటీ కట్‌గా పిలిచే ఒక ప్రత్యేకమైన కటింగ్ పద్ధతిని దీనిలోని వజ్రాలను మలిచేందుకు వాడారు. గ్రీకు కథల్లో కనిపించే ఫొనిక్స్ పక్షిని పోలిన ఆకృతిలో ఈ నెక్లెస్‌ను రూపొందించారు. మెడలో అందంగా అమరేలా, రెండు 'వి' అక్షరాల కలయికగా దీన్ని డిజైన్ చేశారు. గొలుసులోని డిటాచబుల్ పెండెంట్ తయారీకి తూర్పు ఆఫ్రికా గనుల్లో లభ్యమైన 65 క్యారెట్ల పచ్చను ఉపయోగించారు. అపార నైపుణ్యం కలిగిన శ్రామికులు రెండువేల గంటల పాటు కష్టపడితేనే ఈ గొలుసు తయారవుతుంది. మరిన్ని వివరాలకు లో వెళ్లాలి.



# సిట్ విచారణకు మాజీమంత్రి నారాయణస్వామి గైర్హాజరు

## అనారోగ్యంతో రాలేక పోతున్నట్లు సమాచారం

**విజయవాడ,**

లిక్కర్ కేసులో సిట్ విచారణకు రాలేనని అధికారులకు మాజీ మంత్రి నారాయణస్వామి సమాచారమిచ్చారు. అనారోగ్యం, వ్యక్తిగత కారణాలతో రాలేకపోతున్నట్లు- ఆయన తెలిపారు. మూడు రోజుల క్రితమే ఆయనకు మద్యం కేసులో విచారణకు రావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈక్రమంలో సోమవారం ఉదయం 10 గంటలకు నారాయణస్వామి విజయవాడలోని కార్యాలయానికి రావాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎక్సైజ్ మంత్రి కె. నారాయణ స్వామికి మూడు రోజుల క్రితం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ నోటీసులు జారీ చేసింది. సోమవారంఉదయం 10 గంటలకు సిట్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే, అనారోగ్యం, వ్యక్తిగత కారణాల వల్ల విచారణకు రాలేకపోతున్నానని మాజీ మంత్రి నారాయణ స్వామి సిట్ అధికారులకు సమాచారం అందజేశారు. వాస్తవానికి సోమవారం మాజీ మంత్రి నారాయణస్వామి సిట్ కార్యాలయానికి హాజరు కావాల్సి ఉంది. కానీ, అనూహ్యంగా ఆయన విచారణకు రానని సిట్ అధికారులకు సమాచారమిచ్చారు. మంత్రిగా తన ప్రమేయం లేకుండానే నూతన మద్యం పాలసీని రూపొందించినట్లు- సిట్ అధికారులు భావిస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయన పాత్ర ఏమీ లేదని దర్యాప్తులో తేలడమే కారణం. అందుకే మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా స్టేట్ మెంట్ ఇవ్వాలని మాజీ మంత్రి కె.నారాయణ స్వామికి సిట్ నోటీ-సులు జారీ చేసింది. లిక్కర్ స్కాం కేసు దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ భారీ కుంభకోణంలో 49 మందిని నిందితులుగా చేర్చారు. ఈ కేసులో రాజ్ కసిరెడ్డి(ఎ1) ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. తాజాగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి (ఎ4)ని అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ కేసులో పలువురు కీలక నిందితులపై విచారణ కొనసాగుతోంది. నూతన మద్యం పాలసీ పేరుతో గత జగన్ ప్రభుత్వం సుమారు రూ.3500 కోట్ల వరకూ కొల్లగొట్టినట్లు సిట్ అంచనా వేస్తోంది. ప్రతి నెలా రాజ్ కసిరెడ్డి రూ.50-60 కోట్ల వరకూ వసూలు ఎంపీ మిథున్ రెడ్డి, నాటి వైకాపా నేత విజయసాయిరెడ్డి (ఆ5), జగన్ సతీమణి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ ఆర్థిక వ్యవహారాలు చూసే గోవిందప్ప బాలాజీకి (ఆ33) అందజేసేవాడని వెల్లడించింది. మొత్తంగా ఈ కేసులో జగన్ మోహన్‌రెడ్డి అంతిమ లబ్దిదారుగా ఉన్నాడని సిట్ ఆదివారం విడుదల చేసిన 305 పేజీల ప్రాథమిక అభియోగపత్రంలో పేర్కొంది. త్వరలోనే సిట్ ఈ కేసుకు సంబంధించిన బ్యాంకు లావాదేవీలు, స్టేట్‌మెంట్లు-, ఫోరెన్సిక్ రిపోర్ట్‌లు కోర్టుకు సమర్పించేందుకు సన్నాహాలు చేస్తోంది.

# అజ్ఞాతంలోకి మాజీమంత్రి పేర్నినాని

## పోలీసుల ముమ్మర గాలింపు

**అమరావతి,**

:హైకోర్టులోనూ ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించినా చుక్కెదురు కావడంతో పేర్ని నాని ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన కోసం గాలిస్తున్న ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. రప్పా.. రప్పా.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పేర్ని నానిపై కృష్ణా జిల్లా పామర్రు పీఎస్ లో టీ-డీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పోలీస్టేషన్లలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 8న పామర్రులో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని రప్పా రప్పా అంటూ కొట్టిన డైలాగులు ఇంకా ఆయనను వెంటాడుతూనే ఉన్నాయి. ఓ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రప్పా రప్పా అని చెప్పడం కాదు.. రాత్రికి రాత్రి చేసేయాలంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. పామర్రు కేసును కొట్టివేయాలంటూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, హైకోర్టు పేర్ని నాని విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ తదుపరి విచారణను ఈ నెల 22కు వాయిదా వేసింది. అరెస్టు నుంచి ముందస్తు రక్షణ దక్కలేదని ఖంగుతిన్న పేర్ని నాని సైలెంట్‌గా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఈనెల 22న హైకోర్టు విచారణ తరువాత పేర్ని నాని వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# వివేకా హత్య కేసులో విచారణ

## సిబిఐ అభిప్రాయం కోరిన సుప్రీం

**న్యూఢిల్లీ,**

మాజీ మంత్రి వివేకా హత్య కేసు నిందితుల బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో మూడు అంశాలపై సీబీఐ అభిప్రాయాన్ని సుప్రీం ధర్మాసనం కోరింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సీబీఐ, సునీత సవాల్ చేశారు.సీబీఐ అభిప్రాయం చెప్పాక అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై విచారిస్తామని పేర్కొంది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. తదుపరి దర్యాప్తు అవసరమని సీబీఐ భావిస్తుందా? లేదా? కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఏపీ ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో వేసిన క్లోజర్ రిపోర్టుపైనా సీబీఐ అభిప్రాయాన్ని సుప్రీం ధర్మాసనం కోరింది. కేసు ట్రయల్, తదుపరి దర్యాప్తు ఏక కాలంలో కొనసాగించే అవకాశం ఉందా? అని సీబీఐ అభిప్రాయాన్ని న్యాయస్థానం అడిగింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న అవినాష్ రెడ్డి సహా పలువురి బెయిల్ రద్దు కోరుతూ సుప్రీంకోర్టులో వివేకా కుమార్తె సునీత, సీబీఐ పిటిషన్ దాఖలు చేశారు. అవినాష్ రెడ్డితో పాటు-పలువురు నిందితులకు గతంలో తెలంగాణ హైకోర్టు బెయిల్ ఇచ్చింది.

# సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**అక్షరకలం ప్రతినిధి**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 38 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# ఎపిలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు

## హెచ్చరించిన వాతావరణ శాఖ

## వర్షాలతో రైతుల్లో చిగురించిన ఆశలు



**విశాఖపట్నం,**

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రాబోయే నాలుగు రోజులపాటు-పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతోపాటు ద్రోణి ప్రభావం కొనసాగుతోందని, దీని వల్ల భారీ వానలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం వరకూ ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ ఒడిశా పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి నైరుతి దిశగా ప్రయాణిస్తోందని వెల్లడించారు. కర్ణాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకూ ద్రోణి ప్రభావం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఏపీలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావణ శాఖ అధికారులు వెల్లడించారు. అలాగే కాకినాడ, ఈస్ట్ గోదావరి, కోనసీమ, వెస్ట్ గోదావరి, ఏలూరు, కృష్ణా, అల్లూరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోనూ వానలు పడతాయని చెప్పారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఇదిలావుంటే రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ పంటలు ఊపిరి పోసుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాలు వచ్చాక.. జూన్‌లో తొలకరి వర్షాలకు చాలా మంది రైతులు విత్తనాలు నాటారు. ఇప్పటి వరకు 10లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగులోకి వచ్చాయి. కానీ మొన్నటి దాకా రుతుపవనాలు మందగించడంతో మెట్ట పంటలకు నీటి తడులు అందక పైర్లు ఎండుముఖం పట్టి రైతులు సతమతమవుతున్నారు. ఈ తరుణంలో ఉపరితల ద్రోణి, ఆవర్తనాల ప్రభావంతో రుతుపవనాల్లో కదలిక వచ్చి.. గత నాలుగైదు రోజులుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు పడుతున్నాయి. దీంతో పైర్లన్నీ జీవం పోసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా పత్తి, వేరుశనగ, కంది, మినుము, పెసర, చిరుధాన్యాల పంటలకు ఈ వర్షాలు మేలు చేస్తాయని రైతులు చెప్తున్నారు. చాలా రోజుల తర్వాత వర్షాలు పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో సాగు చేయాల్సిన మిగిలిన విస్తీర్ణంలో పంటలు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసి, రాష్ట్రంలోని జలాశయాలకు నీరు చేరడంతో కృష్ణా, గోదావరి డెల్టాలోని ఆయకట్టుకు ఇరిగేషన్‌శాఖ కాలువల ద్వారా నీరు విడుదల చేసింది. దీంతో వరి సాగు ముమ్మరంగా జరుగుతోంది.

# అధికారంలో ఉన్నా..లేకున్నా టిడిపి ప్రజలపక్షం

## ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం మాది

## ఇంటింటికి తెలుగుదేశంలో మంత్రి అచ్చన్నాయుడు







**విశాఖపట్నం,**

తెలుగుదేశం అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల పక్షాన పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. టీడీపీ అధికారంలో ఉంటే ప్రజల కోసం పని చేస్తామని.. ప్రతిపక్షంలో ఉంటే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి పోరాడుతామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దుర్మార్గుడైన జగన్మోహన్ రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించి కూటమి ప్రభుత్వానికి ప్రజలు విజయం అందించారని తెలిపారు. 2019లో 151 సీట్లు గెలవడంతో జగన్ ప్రభుత్వానికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకో అని వార్నింగ్ ఇచ్చారు. సోమవారం పెందుర్తి మండలం గుర్రంపాలెం గ్రామంలో పెందుర్తి ఇన్‌చార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో 'ఇంటింటికి తెలుగుదేశం, సుపరిపాలనలో ముందడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అచ్చెన్నాయుడు హాజరయ్యారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలన ఎలా ఉంది..?, సంక్షేమ పథకాలు సరిగ్గా అందుతున్నాయా లేదా..? అని మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం 'సుపరిపాలనలో ముందడుగు' అని ఉద్ఘాటించారు. 2019 తర్వాత తెలుగుదేశం చాలా ఇబ్బందులకు గురైందని చెప్పుకొచ్చారు. ఒక సమయంలో టీ-డీపీ ఏమవుతుందోనని ఆవేదన చెందానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వైసీపీ పార్టీ లాగా గాలికి పుట్టలేదని.. ఎన్టీ రామారావు స్థాపించిన పార్టీ ఇదని ఉద్ఘాటించారు. 2019 తర్వాత ఏపీ పేరు చెబితే.. ఇతర రాష్ట్రాల వారు భయపడే పరిస్థితి ఉండేదని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు లాంటి ఒక అనుభవం ఉన్న ముఖ్యమంత్రి ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమని అభివర్ణించారు. రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉన్న సమయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 200 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని చెప్పారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని ఉద్ఘాటించారు. ఏపీలో 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు మూడు వాయిదాల్లో రూ. 20000లు ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.



# త్రీ టౌన్ కే వి పీ ఎస్ కమిటీ ఎన్నిక లో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ , కార్యదర్శి , నందిపాటి మనోహర్ , ఉపాధ్యక్షులు పాపాపిట్ల సత్యనారాయణ

**దళిత హక్కులకు భంగం కలిగితే , దాడులకు దిగితే సహించం. కెవిపిఎస్ నాయకులు**



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : త్రీ టౌన్ కే వి పీ ఎస్ కమిటీ ఎన్నిక జరిగినది . అంతకంటే ముందు కెవిపిఎస్ జెండా ను సీనియర్ నాయకులు మండల వీరస్వామి ఆవిష్కరించారు . అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు , రుణాలు ఇవ్వాలి అన్ని దళిత వాడలల్లో మౌలిక సదుపాయాలు రోడ్లు , మంచినీరు , వీధి దీపాలు సౌకర్యం కల్పించాలి . దళితుల వాడల్లో కమ్యూనిటీ హాల్ నిర్మించాలి స్మశాన వాటికలకు స్థలం కేటాయించాలి . మండల అధికారులు విధిగా నెలకు ఒకసారి దళిత వాడలను సందర్శించి సమావేశాలు నిర్వహించాలి . 3టౌన్ ఏరియా కెవిపిస్ మహాసభ లో డిమాండ్ చేశారు . వక్తలు మాటలాడుతూ కెవిపిఎస్ ఉద్యమం ఫలితంగా ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం వచ్చిందని , దీనికి కేటాయించిన నిధులు సక్రమంగా వినియోగించలేదని చాలా నిధులు పక్క దారి అయ్యాయని , వీటిపై విచారణ జరిపించాలని , ఇకనైనా దళితులకు కేటాయించిన నిధులు దళితులకే ఖర్చు చేయాలని బడ్జెట్లో దళితుల వాటా పెంచాలని అన్నారు . స్వాతంత్రం వచ్చి అనేక సంవత్సరాలు గడిచిన ఇంకా అభివృద్ధికి నోచుకోలేని స్థితిలో దళితులు ఉన్నారని , ఇంకా వివక్ష , కుల అహంకార దాడులు జరుగుతున్నాయని , గ్రామీణ ప్రాంతాలలో గ్రామ బహిష్కరణ చేస్తున్నారని , కుల వివక్షత రూపుమాపాలని , అందరికీ విద్య , వైద్య , సౌకర్యాలు కల్పించాలని , జరుగుతున్న లోపాలు సరిచేసి , తగు సౌకర్యాలు కల్పించాలని కేవీపీఎస్ 3 టౌన్ మహాసభ డిమాండ్ చేసినది . ఈ సభకు నాయకులు , ఎస్ కే సైదులు , భద్రయ్య , అధ్యక్షులు భాగంగా వ్యవహరించినారు . గిరిజన సంఘ నాయకులు భూక్య శ్రీను , సిఐటియు నాయకులు బండారు యాకయ్య , బిల్డింగ్ వర్కర్ నాయకులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు . త్రీ టౌన్ ఏరియా మున్నేరు వరదలకు గురి అయిన ప్రాంతాలు ఉన్నాయని వారికి ఇండ్లు సౌకర్యం కల్పించాలని , ఇంకా కొన్ని ప్రాంతాలు మురుగనీటిలో ఉన్నాయని తక్షణం మున్సిపల్ అధికారులు సర్వే జరిపి ఆదుకోవాలని డిమాండ్ చేసినారు . అనంతరం కమిటీ ఎన్నిక జరిగినది . గౌరవ అధ్యక్షులుగా ఎస్.కే. సైదులు , అధ్యక్షులుగా సరికొండ రాంబాబు , కార్యదర్శిగా ఏచ్చు వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులుగా రాంబాబు , రాము , భద్రయ్య , జగదీష్ , రాజు , నరేష్ , సహాయ కార్యదర్శులుగా చంద్రశేఖర్ , వెంకటరమణ , లత , శ్రీను , కమిటీ సభ్యులుగా మాలతి , మల్సూర్ , ఉపేందర్ , వెంకన్న , రమాదేవి , కుమారి , నాగయ్య , రామకృష్ణ , స్వామి అయినారు .

# నాగార్జునసాగర్ డ్యామ్ గేట్లు బంద్...





**నాగార్జునసాగర్:(అక్షర కలం ప్రతినిధి ):**

నాగార్జునసాగర్ డ్యాం కు వరద ప్రవాహం తగ్గటంతో ఆదివారం నాడు అన్ని గెలుపు మూసివేసిన ఎన్ఎస్పి అధికారులు. గత కొన్ని రోజుల నుండి నాగార్జునసాగర్ డ్యాంకు భారీగా ఇన్ఫ్లో రావడంతో నాగార్జున సాగర్ 26 గేట్ల ద్వారా నీటి దిగువకు విడుదల చేయడం జరిగింది. ఆదివారం సెలవు దినం కావడంతో కృష్ణమ్మ అందాలను వీక్షించడానికి పలు ప్రాంతాలనుండి సందర్శకులు అధిక సంఖ్యలో రావడం జరిగింది. సందర్శకులు ఎక్కువగా ఉండడంతో డ్యాం పరిసర ప్రాంతాల్లో కిలోమీటర్లు మేర ట్రాఫిక్ జామ్ తో సందర్శకులు ఇబ్బంది పడ్డారు. సాగర్ డ్యాం అన్ని గేట్లు మూసి వేయడంతో సందర్శకులు నిరుత్సాహంతో తిరుగు ప్రయాణం చేశారు.



**నాగార్జునసాగర్ నీటి సమాచారం...**

నాగార్జున సాగర్ డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 586 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 300 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,926 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 8,604 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 8,022 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1,800 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులు నీటినీ , నాగార్జునసాగర్ జలాశయానికి మొత్తం ఇన్ఫ్లో 63,580 క్యూసెక్కులు కాగా ,రిజర్వాయర్ నుండి మొత్తం 47,552 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన లారీ యజమానుల సంఘం ఎన్నికలు....!





**ఖమ్మం : అక్షర కలం :**

నగరం లారీ యజమానుల సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం లారీ యూనియన్ ఆఫీస్ లో ఎన్నికలు జరిగాయి ఇప్పటికే అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు ఇద్దరు జాయింట్ సెక్రటరీలు పదవులు ఏకగ్రీవం కాగా మరో ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి పదవి కోసం జరిగిన ఎన్నికల పోటీలో ప్రధాన కార్యదర్శిగా బోయ శ్రీను ఉపాధ్యక్షుడు గా ఇండిపెండెంట్ అభ్యర్థి పొట్లపల్లి సర్వయ్య పై తేజావత్ వీరన్న 78 ఓట్లతో విజయం సాధించారు నాలుగు కీలక పదవులతో పాటు ఎనిమిది మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్ల పదవులు ఇంతకు ముందే ఏకగ్రీవయ్యాయి ఇందులో అధ్యక్షులుగా బోయపాటి కృష్ణకుమారి ఉపాధ్యక్షుడిగా బి శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీగా మస్తాన్ వలి మహమ్మద్ అలీమ్ తో పాటు ట్రెజరర్ గా చంద్ర సీతారాం తో పాటు మరో ఎనిమిది మందిని ఈసీ మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవం

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు పురస్కారం.**



**ములుగు ( అక్షర కలం ప్రతినిధి:)**

సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలులో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన జిల్లా కలెక్టర్లను సత్కరించేందుకు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అత్యుత్తమ పనితీరు కనబరిచిన జిల్లాల కలెక్టర్లకు అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా కన్నాయిగూడెం బ్లాక్‌లో కీలక పనితీరు సూచికల సంతృప్తతను సాధించడంలో విశేష కృషి చేసినందుకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ.ఏ.ఎస్. కు అవార్డు లభించింది.

# తల్లిపాల ప్రాముఖ్యత....



**హుస్నాబాద్: (అక్షర కలం ప్రతినిధి) :**

తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ ఐసిడిఎస్ సిడిపిఓ జయప్రద ఆధ్వర్యంలో హుస్నాబాద్ ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్ర ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత ,గంటలోపు వచ్చే ముర్రు పాల ప్రాముఖ్యత, 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని,ఇతర ఎలాంటి ద్రవాలు ఇవ్వకూడదని తల్లులకు సూచించారు .ఈ కార్యక్రమంలో వైద్య అధికారి, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.



# ఒక్క చుక్క నీటిని వదులుకోబోం...

**రాజకీయాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం**

**ఏపీ ప్రభుత్వ కుట్రలు, కుతంత్రాలను అడ్డుకుని తీరుతాం**

**బనకచర్ల పాపం ముమ్మాటికి బీఆర్ఎస్ దే**

**పదేళ్లలో చేసిందేం లేదు... తప్పులను సరిదిద్దుతున్నాం**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన సాగునీటి వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోబోమని, తమకు రాజకీయాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బనకచర్ల పాపం బీఆర్ఎస్ దేనని, ఏపీ ప్రభుత్వం పన్నుతున్న కుట్రలు, కుతంత్రాలను అడ్డుకుని తీరుతామన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో రూ.10 కోట్లతో నిర్మించ తలపెట్టిన 10వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులకు ఆయన ఆదివారం భూమి పూజ చేశారు. 'గతంలో 5.91 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న గోదాంలు రైతులకు అందుబాటులో ఉండేవి. మేం అధికారంలోకొచ్చిన ఏడాదిన్నర



వ్యవధిలోనే కొత్తగా 10.75 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న గోదాంలను నిర్మించాం. అన్నదాతల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. అందుకే... దేశంలోనే వరిని అత్యధికంగా పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది' అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. 'ఉమ్మడి ఏపీలో సాగునీటి రంగంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. అందుకే.. సబ్బండ వర్గాలు కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం. ఇప్పుడు కూడా మన రాష్ట్రంపై అవే కుట్రలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి... వాటిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి. మన పొరుగు రాష్ట్రం ఏపీ... మన పంట పొలాలు ఎండిపోయేలా అక్రమ ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుడుతోంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థవంతంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడింది' అని చెప్పారు. 'సాగునీటి రంగ అభివృద్ధికి పదేళ్లలో బీఆర్ఎస్ చేసింది శూన్యం. కృష్ణా, గోదావరిపై గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులే మన పంట పొలాలకు నీళ్లందిస్తున్నాయి. వాళ్ల హయాంలో ఒక్కటంటే ఒక్కటి పనికొచ్చే ప్రాజెక్టును కట్టలేదు. రూ.లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరాకు కూడా నీళ్లందడం లేదు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు మాపై విమర్శలు చేయడం మాని, అసలు విషయాలను తెలుసుకోవాలి' అని సూచించారు. 'అప్పుడు పోలవరం కడుతుంటే చోద్యం చూశారు. బనకచర్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతుంటే పట్టించుకోలేదు. నీళ్లు సముద్రం పాలవుతున్నా పట్టనట్లుగా వ్యవహరించారు. పైగా... అప్పటి ఏపీ పాలకులకు రెడ్ కార్పెట్ తో స్వాగతం పలికి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు. విభజన చట్టంలో లేకపోయినా ఆర్డినెన్స్ ద్వారా 7 మండలాలను ఏపీలో కలుపుతుంటే స్పందించలేదు' అని విమర్శించారు. 'తెలంగాణకు పట్టిన శాపం బీఆర్ ఎస్. గత పదేళ్లలో జరిగిన తప్పులను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నాం. కృష్ణా, గోదావరి నీటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీళ్లందించేలా పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్క దిద్దుతూనే... సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం' అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ల ఛైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యానారాయణ, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు నూతన వధూవరులకు ఆశీస్సులు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు మహేష్- అశ్వితలను ఆశీర్వదించారు. ఇటీవల వివాహం జరిగిన ఈ నూతన దంపతులు ఎంపీ వద్దిరాజు రవిచంద్రను ఆదివారం ఖమ్మం బురహాన్ పురంలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఎంపీ వద్దిరాజు నూతన వధూవరులకు తన ఆశీస్సులు అందజేశారు.

## బీసీల లక్ష్య సాధన పోరాటం రాజ్యాధికార దిశగా కొనసాగాలే...

**హైదరాబాద్: ( అక్షర కలం)**

బీసీ ల లక్ష్య సాధన పోరాటం రాజ్యాధికార దిశగా కొనసాగాలే అని ప్రముఖ సామాజిక నాయకుడు, అరుంధతీ నగర్ అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. (%హీూూ%) ముషీరాబాద్ అసెంబ్లీ సాధన సమితి ఆధ్వర్యంలోని గాంధీ నగర్ డివిజన్ అరుంధతీ నగర్ ప్రధాన కూడలి దగ్గర సంఘం నాయకులు కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా అరుంధతీ నగర్ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ యాదవ్ విచ్చేసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెరుగు శ్రీనివాస్ యాదవ్ మాటాలాడుతూ, బీసీలు రాజకీయంగా సమాన వాట పొందడానికి కేంద్రం అడ్డు పడడం సరికాదన్నారు . బీసిల 42శాతం రిజర్వేషన్ల అమలుకై కేంద్రం పెద్దన్న పాత్ర వహించాలని కోరారు. బీసి రిజర్వేషన్ల సాధన, అమలుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు యాదగిరి, నాగుల ప్రకాష్, నవీన్, బాబా, సాయి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి స్నేహితుల చేయూత



(అక్షర కలం ప్రతినిధి):

అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామానికి చెందిన బదనపురం రాజయ్య అనే వ్యక్తి ఇటీవల గుండెపోటుతో మరణించగా, ఆదివారం నాడు బాల్య మిత్రులు అతని కుటుంబాన్ని పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటూ సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. స్నేహితుల దినోత్సవం రోజు తను లేకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి తక్షణ సహాయం కింద 50కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1990-91 బ్యాచ్ ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు ముక్కెర సంపత్ కుమార్, బండారు వీరస్వామి, వేల్పుల కుమార్, రాయికుంట రాజమౌళి, అల్లాడి సంపత్, జాగిరి మల్లేష్, జాగిరి దేవేందర్, చుంచు శంకర్, కల్వల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన సినీనటి యమున





నాగార్జునసాగర్ :(అక్షర కలం ప్రతినిధి ):

నాగార్జునసాగర్ ఆగస్టు 3 అంతర్జాతీయ ప్రమాణాలతో నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనాని ఆదివారం సినీ నటి యమున సందర్శించారు. నాగార్జునసాగర్ లోని దమ్మ నాగార్జున విపస్సన ధ్యాన కేంద్రంలో గత పది రోజులుగా నిర్వహించిన విపస్యన కోర్సును పూర్తి చేశారు. ఆదివారం బుద్ధ వనం సందర్శించగా మహా స్తూపం లోని సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలు తెలిపే వీడియో చిత్రాన్ని వీక్షించిన అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. వీరికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర లు పంచశీల కండువాతో సత్కరించారు. అనంతరం మీరు బుద్ధ వనంలోని బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యాన వనములను సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్, బుద్ధవనం విశేషాలను వివరించారు.

# కెనరా బ్యాంకు తరలించొద్దని నేడు అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా..

నాగార్జునసాగర్:( అక్షర కలం ప్రతినిధి ):

నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో గత 45 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కెనరా బ్యాంక్ విజయపురి నార్త్ శాఖ ను హాలియా కు తరలించొద్దని అన్ని పార్టీలు కలిపి సంయుక్తంగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. దాదాపు 100 కోట్ల టర్నోవర్ కలిగిన కెనరా బ్యాంకు, 15 వేల ఖాతాలు, 2300 బంగారు రుణ ఖాతాలు, కలిగి ఉన్న బ్యాంకు 45 సంవత్సరాలుగా హిల్ కాలనీ లో శాఖను నిర్వహిస్తుందని ఈ శాఖలో ఎంతోమంది రైతులు ,ఉద్యోగులు, పెన్షన్ దారులు, నాగార్జున సాగర్ పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు, వ్యాపారస్తులకు సంబంధించి వేల ఖాతాలు ఉన్నాయని ఎంతోమంది ఖాతాదారులు బంగారు ఆభరణాల లోన్లు, లాకర్ లు, ఫిక్స్ డ్ డిపాజిట్లు, కలిగి ఉన్నారని ఇంత పెద్ద మొత్తములో వ్యాపారం సాగిస్తున్న కెనరా బ్యాంకు బ్రాంచ్ ను ఇతర ప్రాంతానికి తరలించడం సబబు కాదని, అందుకు నిరసనగా నేడు అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నాని



చేపడుతున్నట్టు అఖిలపక్ష నాయకులు తెలిపారు . ఇక్కడి శాఖను వేరే చోటుకు తరలించి, వృద్ధులను, పెన్షన్ దారులను, ఖాతాదారులను ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు.

# హుస్నాబాద్ క్రికెట్ క్లబ్ (హెచ్ సిసి) ఆధ్వర్యంలో వన్ డే ఫ్రెండ్షిప్ క్రికెట్ మ్యాచ్...





హుస్నాబాద్ :(అక్షర కలం ప్రతినిధి ):

అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం జరుపుకుంటారు. సాధారణంగా స్నేహితుల దినోత్సవం రోజు స్నేహితులందరూ కలుసుకొని ఆటలు ఆడుకోవడం లేదా సరదాగా గడపడం చేస్తారు. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో హుస్నాబాద్ క్రికెట్ క్లబ్ (హెచ్ సిసి) ఆధ్వర్యంలో వన్ డే ఫ్రెండ్షిప్ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ ఫ్రెండ్షిప్ క్రికెట్ మ్యాచ్ లో సీనియర్, జూనియర్ జట్లు పాల్గొన్నాయి. మ్యాచ్ ను హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. మ్యాచ్ లో జూనియర్ జట్టు విజేతగా నిలువగా సీనియర్ జట్టు రన్నర్ ఆఫ్ గా నిలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన జూనియర్స్ 15 ఓవర్లలో 159 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ దిగిన సీనియర్స్ టీమ్ 15 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసి ఒక్క పరుగు తేడాతో ఓటమి చెందారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మ్యాచ్ లో ఇరు జట్లు స్నేహపూర్వకంగా ఆహ్లాదంగా ఆడారు. గెలుపోటములు కాకుండా కేవలం ఫ్రెండ్షిప్ మ్యాచ్ మాత్రమే నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఇట్టి ఫ్రెండ్షిప్ డే మ్యాచ్ నిర్వాహకులు దొడ్ల శ్రీధర్ రెడ్డి,కవ్వ శ్రవణ్, దిలీప్ ఎగురి రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, వంశీ అంపైర్లుగా జాల శ్రీనివాస్, మహేష్, కామెంటార్ గా శేఖర్ నిర్వహించడం జరిగింది.

# అంగరంగ వైభవంగా శ్రావణమాసం ముత్యాలమ్మ అమ్మవారి బోనాలు



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : 48వ డివిజన్ గణేష్ నగర్ దానవాయిగూడెం పార్క్ ఏరియా లో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ గుడి ప్రాంతంలో శ్రావణమాసం రెండవ ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు . డప్పు వాయిద్యాలతో మేళ తాళాలతో , నృత్యాలతో ఊరేగింపుగా అమ్మవారికి బోనాలలో నైవేద్యం వండుకొని వచ్చి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు . సుమారుగా 200 మంది భక్తులు బోనాలతో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో గుర్రం పద్మ , పోతురాజు నాగమణి , వల్లపు వరలక్ష్మి , జావీద్ , రంగమ్మ , నాగమణి శివశక్తుల బృందంమరియు శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నీట్ పీజీ పరీక్ష.....

## 215 మంది అభ్యర్డులు హాజరు....

## జిల్లా అదనపు కలెక్టర్‌పి రాంబాబు...





(అక్షర కలం ప్రతినిధి ):

నీట్ పిజిపరీక్ష సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. ఆదివారం ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజీ నందు జరుగుతున్న నీట్ పిజి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీ నందు 179 అభ్యర్థులకు గాను 171 మంది హాజరైనారని 08 మంది గైర్హాజరు అయినారని అలాగే కోదాడ సన ఇంజనీరింగ్ కాలేజీ నందు 50 మందికి గాను 44 హాజరైనారని, 6మంది గైర్హాజరు అయినారని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జయలత, తహసీల్దార్ కృష్ణయ్య,అధికారులు, సిబ్బంది అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఆదివాసీ గ్రామాలలోని పేదలకు కొమరారం పోలీసుల ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ





అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు శంబునిగూడెం,శెట్టిపల్లి గ్రామాలలోని 100 పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను రాబిన్ హుడ్ అనే స్వచ్ఛంద సంస్థ సహాయంతో కొమరారం పోలీసులు అందిచడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలను సందర్శినప్పుడు కొంతమంది పేదవాళ్ళు కనీస కుటుంబ అవసరాలకు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వారి వివరాలు సేకరించి స్వచ్ఛంద సంస్థల సహాయంతో బియ్యం, %శ్రీ%కందిపప్పు,గోధుమ పిండి వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ఆదివాసి ప్రజలు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరినారు.యువత గంజాయి,మద్యపానం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపినారు.కొంతమంది ప్రజలు వాహనాల డ్రైవింగ్ పై అవగాహన లేకుండా అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ మద్యం తాగి డ్రైవ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారు.కావున వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తెలిపినారు.ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.గతంలో కూడా మెడికల్ క్యాంపులు,దోమతెరలు పంపిణీ,దుప్పట్లు,సోలార్ లైట్లు,నిత్యవసర సరుకులు,యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా శంభుని గూడెం,శెట్టిపల్లి గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు మరియు రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థకు ధన్యవాదాలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్,కొమరారం ఎస్సై నాగుల్ మీరా మరియు గుండాల ఎస్సై సైదా రవూఫ్,పోలీస్ సిబ్బంది మరియు రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే...

అక్షర కలం / అశ్వారావుపేట :

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని భాస్కరపురం గ్రామంలో గత ప్రభుత్వ కాలంలో నిర్మాణం ప్రారంభించి అసంపూర్ణంగా వదిలివేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక చొరవతో మిగిలిన నిర్మాణాలు పూర్తి చేయించి ఈరోజు లబ్ధిదారులకు అందజేశారు. ఇళ్ల ప్రారంభంతో ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారుల సొంతింటి కల నెరవేరింది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955